


# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV — STRUGGLE FOR JUSTICE


సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 286 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 13, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

పనిచేయకుండా పైస సంపాదిస్తున్నారు

వక్రమార్గంలో పైస సంపాదించడం వెన్నతో పెట్టిన విద్యల మారిపోయింది

పనికి తగ్గ జీతాలు వస్తూనే ఉన్నాయి

పైస సంపాదన మాత్రం ఆగడం లేదు

ప్రభుత్వాలను మభ్యపెడుతున్న పనితనమంతులు

పనిచేస్తున్నట్లు నటిస్తూ రెట్టించిన పైస సంపాదిస్తున్నారు

పని చేసేది ఎవరు ఫలితం పొందుతున్నది ఎవరు

పైసపై వ్యామోహం పెరిగిన పైస సంపాదకులది మాత్రం పరధ్యానమే

విపరీతమైన దైవభక్తి కలిగిన వాళ్ళు విపరీతమైన సొమ్ము సంపాదిస్తున్నారు

పైస చుట్టూ తిరుగుతున్న ప్రపంచం

ధనం కోసం దారిద్ర్యాన్ని అంటిపెట్టుకుంటున్న ధనిక వర్గం

పనితనానికి తగ్గట్టుగా నిజాయితీగా సంపాదించే పైసా విలువనిస్తుంది

డాక్టర్ బరిగెల శివ

# పనికొద్దిగా.. పైసా పెద్దగా..





హైదరాబాద్, (జై భీమ్ డెస్క్) :

పైస సంపాదన జీవితాలను మారుస్తుందో లేదో తెలియదు కానీ ప్రాణాలను మాత్రం తోడేస్తుందని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు.నిజాయితీగా పని చేస్తున్న వాళ్లకు పైసా సంపాదనపై పెద్దగా మోజు ఉండదని తెలిపారు.భారంగా పనిచేస్తున్నామన్నట్లు నటిస్తూ పెద్ద మొత్తంలో పైస సంపాదిస్తున్న వ్యక్తులు దరిద్రాన్ని అంటిపెట్టుకొని జీవిస్తున్నారన్న సంగతిని పూర్తిగా మర్చిపోతున్నారన్నారు.రోజుకు 24 గంటలు మాత్రమేనని అందులో పణి గంటల విలువ చిన్న పెద్ద తారతమ్య భేదం ఏమీ లేదని తెలుపుతూ సాధారణ ఉద్యోగి మొదలుకొని ఉన్నత స్థాయి ఉద్యోగి వరకు నిర్వహించే పనిగంటలు కేవలం 8 మాత్రమే అన్నారు దానికి ఫలితాన్ని అనుభవిస్తున్నది మాత్రం ఎలాంటి వాళ్ళో ఎటు పొంతన పడడం లేదన్నారు.దైవభక్తిని అడ్డం పెట్టుకొ నినిజాయితీపరులుగా వెలుగొందాలనే భ్రమలో ఎక్కువ దోపిడీకి పాల్పడుతున్నారని అలాంటివాళ్లు విశ్వాసం తక్కువ వాళ్ళుగా బ్రతుకుతున్నారన్నారు.వయస్సు పెరుగుతున్న పైస సంపాదనపై మాత్రం మక్కువ తగ్గని వాళ్ళు లెక్కలేనంతమందిగా కోట్లల్లో కలరన్నారు.వయస్సు కొద్ది పైస సంపాదించుకొని సంపాదించిన అక్రమాస్తులను చూసుకుంటూ ఆనందంగా జీవించాలి అనుకునే వాళ్ళు కోట్లల్లో కలరన్నారు.స్వల్పకాలాలలో పేదవాళ్ల అత్యంత ధనికులు మారిపోతూ అత్యంత ధనికులు పేదవాళ్ళు మారిపోతున్నారన్నారు.స్వల్ప కాలాన్ని లక్ష్యంగా

- మిగతా 2లో..



2

## ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన ద్రౌపది ముర్ము

హాజరైన ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు



## దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు

2

గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు

తీరప్రాంత ఆలయాల అభివృద్ధికి తక్షణ చర్యలు

పుష్కరాలపై సమీక్షించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## తెలంగాణలో.. దంచి కొడుతున్న వాన

ఎక్కడికక్కడే నిలిచిపోయిన రవాణా సౌకర్యాలు

వాన బీభత్సం వరదల ఉధృతం ప్రజల్ని కునుకు నిద్ర పట్టకుండా చేస్తుంది

పత్తా కనిపించని ప్రభుత్వ అధికారులు

రోడ్లన్నీ వర్షం వరదలతో నిర్బంధం

సహాయక చర్యల్లో మళ్లీ పోలీస్ అధికారులే ఆపద్బాంధవులు

ఎడతెరిపి కురుస్తున్న వర్షాలకు ఎక్కడలేని ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

డాక్టర్ బరిగెల శివ

2



## పూర్తి కావస్తున్న బతుకమ్మ కుంట పనులు

ఈసారి అక్కడే బతుకమ్మ ఉత్సవాలకు ప్లాన్- యాకుతుపురా ఘటనపై బాధ్యులపై చర్యలు - హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ

6

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

# పనికొద్దిగా.. పైసా పెద్దగా..

మొదటి పేజీ తరువాయి

పెట్టుకొని విచ్చలవిడిగా లక్షణమైన సొమ్మును సంపాదించుకోవాలనుకునే మోసపూరితమైన వ్యక్తులు కలరన్నారు.ఉద్యోగులు అధికారులు చేస్తున్న పనేందో వాళ్లంతా ఆశిస్తున్న పైస ఏందో పనితనంలో చూపిస్తున్న నిజాయితీ ఎందో రహస్యంగా ఉంచబడుతుందన్నారు.నాయకులు ప్రజాప్రతినిధులు చేయవలసింది ప్రజాసేవేనని అలాంటిది అత్యంత విశ్వాసనీయ సమాచారం ఏమిటంటే ప్రజల విశ్వాసాన్ని పనితనంతో చూరగొనాల్సిన వాళ్లు పైస సంపాదనను లాభదాయకంగా పెట్టుకుని వ్యాపారాలతో పరిణితి చెందుతున్నారన్నారు.ఎమ్మెల్యేలు చేయవలసిన పనేందో చేస్తున్న పనేందో ఎమ్మెల్యే చేస్తున్న పనితీరు పట్ల ప్రజావిశ్వాసం ఎంతలా బలపడుతుందో ఎంతలా బలహీన పడుతుందో పసిగట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మంత్రులు చేయాల్సిన పని ఏందో చేస్తున్న పని ఏందో శాఖల వారీగా విడుదల చేస్తున్న నిధుల వివరాలను బట్టి పనికి తగ్గ పైస ఆశిస్తున్నారా పని కోసమే పైసా ఖర్చు చేస్తున్నారా ఖర్చు చేస్తున్న పైసలు పర్సెంటేజ్ ల లాభాలను ఆశిస్తున్నారా ఏం చేస్తున్నారో మంత్రులే తేల్చుకోవాలన్నారు.కార్మికులు చేస్తున్న పని ఎనిమిది గంటలకు పైన కష్టపడుతున్నప్పటికీ పైసా దొరుకుతుందా లేదా అనేదే ముఖ్యమన్నారు.500 రూపాయల కోసం పొద్దెల్లా పనిచేస్తున్న కార్మికుల పైసా ఆదాయం ఎంతో విలువైనదిగా గమనించాలన్నారు. వ్యవసాయ అధికారులు చేయాల్సింది ఎంతో ఉందని చేస్తున్నది మాత్రం పెద్దగా ఫలితం లేనివిధంగా కనిపిస్తుందని తెలుగు రాష్ట్రాల్లో వెలుగు చూస్తున్నమన్నారు.అధికారులంతా ఏకమై ఆస్తులను పెంచుకుంటున్నారే తప్ప అధికారానికి తగ్గట్టుగా ఎక్కడ పని చేస్తున్నారని నిలదీశారు.రైతులు గోసపడుతున్న ప్రభుత్వాలకు ఎలాగూ చలనం లేనప్పుడు కనీసం అధికారుల కైనా మనసుండాలిగా అన్నారు.వ్యవసాయ అధికారుల కాల పరిమితిలో లబ్ధి పొందుతున్నది అధికారులు నష్టపోతున్నది రైతులన్నారు.వ్యాపారస్తులు చేయాల్సిన పని ఏందో చేస్తున్న పని ఏందో రాజకీయ నాయకులకు ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యేలకు మంత్రులకు ప్రభుత్వ అధికారులకు మాత్రమే తెలుసునని కేవలం వాళ్లకు మాత్రమే అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తూ అభివృద్ధితో కూడిన సంపాదనను అంచనాలకు మించి పెంపొందించుకుంటూ ప్రభుత్వ కార్యాలయాలలోని ఆదాయాలను ఇంచుమించుగా లాగేసుకుంటున్నారన్నారు.ప్రైవేటు వ్యాపారం కూడా ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ఒక భాగంగా పెట్టుకుని చలాయిస్తున్నారంటే రాజకీయ అండ ప్రైవేట్ వ్యాపారస్తులకు ఎంతటి స్థాయిలో సహాయపడుతుందో తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అడ్డ కాడ కూలీల బతుకులు మాత్రం దినదినానికి పూట గడవక గండమవుతుందని అన్నీ కలిగిన వ్యక్తులు అడ్డ కాడ కూలీలను హీనంగా చూస్తున్నారన్నారని పనితనంలో మాత్రం ఎనిమిది గంటల పాటు సుదీర్ఘంగా పనిచేసే కూలీలను చిన్నచూపు చూడడంలో పనులు చేయించుకుంటున్న వ్యక్తులు యజమానుల కన్నా పైపెచ్చుగా చలాయింపుతో కూడిన అనుభూతిని పొందుతున్నారన్నారు.పోలీసులు చేస్తున్న పనికి కొన్ని చోట్ల ప్రజలు బ్రహ్మరథం పడుతుండగా అనేక చోట్ల ప్రజా వ్యతిరేకత ఆకాశాన్ని చేరుతుందన్నారు.కష్టపడి పని చేస్తున్న పోలీసులు ప్రజలకు అండగా నిలుస్తూ, రక్షణ కల్పిస్తున్న పోలీసులను గౌరవించుకొనుటకు వెనకాడబోమని అదే తరహాలో అక్రమంగా సంపాదనకు అలవాటు పడుతూ వ్యసనాలకు అలవాటు పడుతూ మహిళల మానప్రాణాలను చేరుస్తున్న పోలీసులను పోలీస్ అధికారులను అదేవిధంగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులను తప్పకుండా విమర్శించి తీరుతామన్నారు.దేశం మొత్తంలో పోలీస్ వ్యవస్థకు పనితీరు పట్ల ప్రత్యేకమైన హక్కులు కల్పించబడ్డాయని అందులో ప్రధానంగా దేశ భద్రతకు ప్రజారక్షణకు తోడ్పాటు అందించేది మాత్రం ముమ్మాటికి పోలీసులనన్నారు. అలాంటి పోలీసులు రాజకీయ నాయకులకు,అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు పూర్తిగా సహకరిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను రాజకీయ వ్యతిరేక విధానాలను పాటిస్తూ అవలంబిస్తున్నారని దాని మూలాన రాజకీయ నాయకులతో ప్రభుత్వాలతో సత్సంబంధాలు పెంచుకొని విలువైన సొమ్ముకు దాసోహమైపోతున్నారన్నారు.ప్రతిపక్ష నేతలపై కేసులు కట్టే కాడ ఉరకలేస్తున్న పోలీసు అధికారులు కాలం చాలా ప్రమాదకరమైనదని గుర్తుంచుకోవాలన్నారు.ఎగిసిపడి కేసులు కడితే ఎగిరిపడి ఎదురుదెబ్బ తగులుతుందన్న సంగతిని గుండెల మీద చేయి వేసుకొని పసిగట్టండన్నారు.చేసే కేసులలో నిజాయితీ ఉంటే 100 కేసులు పెట్టుకున్న సమస్యలు ఉండవు గాని తప్పుడు కేసులు బనాయిస్తే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.చిన్నప్పటినుండి తల్లిదండ్రులు నేర్పించిన క్రమశిక్షణకు కట్టుబడిన పోలీస్ అధికారులు మాత్రం విధి నిర్వహణలో అసాంఘిక శక్తులను చీల్చి చెండాడుతున్నారన్నారు.కొంతమంది పోలీసు అధికారుల ధైర్యం చూస్తే రాజకీయ నాయకులను సైతం లెక్కచేయకుండా వృత్తి ధర్మానికి మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వడాన్ని చూస్తుంటే పైస సంపాదన కన్నా పనికి మాత్రమే ప్రాధాన్యతనిస్తూ ప్రజల వైపు నిలుస్తున్నారు అనే నమ్మకాన్ని కనపరుస్తున్నారన్నారు. ఉన్నపాటుగా న్యాయస్థానాల పనితీరు మాత్రం నా భూతో నా భవిష్యత్ అన్నారు.న్యాయస్థానాలన్నీ ప్రభుత్వాలు చేయుచున్న ప్రజా వ్యతిరేక విధానాలను క్షుణ్ణంగా పసిగట్టడంలో విశ్వాస భరితమైన సాహసాన్ని కనపరుస్తూ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉత్తర్వులను వెలువరించడంలో ఏమాత్రం ఆలోచించడం లేదన్నారు.న్యాయస్థానాలలో పేదవాళ్లకు జరుగుతున్న అన్యాయాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించలేని కడుపేదస్తులకు లోకదాలత్ లాంటి సమావేశాలు నిర్వహిస్తూ వందల,వేల కేసులను సంధి చేసుకునే మార్గాలను కల్పిస్తూ పోలీస్ ఉన్నతాధికారులచే నేరుగా బహిరంగ ప్రకటనలను ఇప్పిస్తున్నారన్నారు.ఇకపోతే పనికొద్దీ పైస సంపాదించుకోవాలనే ఆలోచన కలిగిన న్యాయవాదులు మాత్రం నీతి నిజాయితీ నియమం నిబద్ధత క్రమశిక్షణ న్యాయం ఏ మాత్రం పట్టించుకోకుండా వాటిని పాటించకుండా దొరికిందే కేసు భరికిందే పైసా న్యాయస్థానాలలో తప్పుడు కేసులను తారుమారు చేసైనా నమ్ముకున్న నల్లచొక్కను నట్టేట తాకట్టు పెట్టైనా పైస సంపాదించుకోవాలనే ఆలోచన మాత్రం ప్రధాన దుర్మార్గంగా పెరిగిపోతుందన్నారు.పనిచేస్తున్నది రెండు గంటలే అయినప్పటికిని పైస సంపాదన మాత్రం లెక్కలేనంత ఆస్తులను కూడగడుతున్నారన్నారు.తప్పుడు కేసులను వాదిస్తున్న న్యాయవాదులను బార్ కౌన్సిల్ సభ్యత్వం నుండి తొలగిస్తూ న్యాయస్థానాలు సాహసోపేతమైన నిర్ణయాలను తీసుకున్నట్లయితే ప్రభుత్వాలను ఎదిరించిన న్యాయస్థానాలు పేద ప్రజలకు అండగా నిలవగలవని జనాలు నిరాజనాలు పలుకుతారన్నారు.పని... పైసా...రెండింటిలో ఏది ముఖ్యమని గమనించగలిగితే ఎక్కువ శాతం పని కన్నా పైసే ముఖ్యమైనదనే స్థాయిలో కోట్ల మంది కలరన్నారు.ఎవరి స్థాయికి ఎంత సంపాదించాలి ఎంత సంపాదిస్తున్నారో అక్రమంగా సంపాదించుకుంటున్న ఆస్తులను కూడా గోప్యంగా దాచుకునే వెసులుబాటుతోపాటు సవరించుకునే మార్గాలను ఇంత చక్కని భారత దేశంలో ఎంతో నిజాయితీగా వెలుగొందుతుందన్నారు.అక్రమంగా సంపాదిస్తే ఏం జరుగుతుందో భగవత్ స్వరూపంలో ఉన్న మానవ జన్మకు ఎందుకు అర్థం కావడం లేదు తెలియదు గాని పొద్దున పూజలు మధ్యాహ్నం సంపాద సాయంత్రం సందడి ఇది లేకపోతే మానవజన్మకు మనుగడే లేదనే రూపంలో జీవిస్తున్న వ్యక్తులు కోట్లల్లో ఉన్నారన్నారు.ప్రభుత్వాలు కనిపిస్తున్న పనిలో నిమగ్నమై పని చేస్తున్న సమర్థవంతులెవరో అసమర్థులు ఎవరో వ్యవస్థలు పసిగడుతున్న సమాజం పసిగడుతున్న ప్రభుత్వాలు పసిగడుతున్న సమర్థులను మించి అసమర్థులు మాత్రం వ్యవస్థల ఏలుబాటుకు పదవ అనే పని కాలాన్ని అందిపుచ్చుకొని పైస సంపాదనలో లీనమైపోతున్నారన్నారు.ఎంతటి సాంకేతిక పరిజ్ఞానం ఉంటే అంత ఎక్కువ సంపాదించుకోవచ్చనే దుర్బుద్ధి ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న వ్యక్తులకు పూర్తిగా అర్థమవుతూ అది మోసమని తెలిసినప్పటికీ అదే జీవితమనే భ్రమలో వాళ్లు బ్రతకడమే కాకుండా వ్యవస్థలను కూడా అలాగే బ్రతకాలనే కోణంలో తీర్చిదిద్దుతున్నారన్నారు.పనులకు మాత్రమే జీతాలు తీసుకుంటున్న వాళ్లు ఎంతమంది ఉంటున్నారో ఎంచలేము గాని వాళ్ళందరినీ గమనిస్తుంటే ప్రభుత్వ వ్యవస్థల భగవత్ స్వరూపాలను చూస్తున్నట్లుగా అనుభూతి కలుగుతుందన్నారు.వ్యవస్థల లెక్కలన్నీ ప్రభుత్వ కార్యాలయాలు లెక్కలన్నీ ఆన్లైన్ చేస్తే అయిపోతుందిలే అవినీతి చేస్తున్న లెక్కలు ఎవరికి దొరకవనుకోవడం ప్రస్తుత కాలానికి బాగానే ఉంటుంది గానీ కాలం నిర్ణయిస్తున్నప్పుడు ఎవడు తప్పించుకోలేనన్నారు.కష్టపడి సంపాదించుకున్న పైసకు అవినీతితో సంపాదించుకున్న పైసకు ఎంతటి తేడాలు ఉంటాయో మనుషుల ముఖములు అట్టే పట్టించేస్తాయన్నారు.అవినీతి సొమ్ముతో ఒక్కసారి చిక్కుల్లో ఇరుక్కున్నామంటే ఎన్ని జన్మలెత్తినా పాపపు రుణాన్ని తీర్చుకోలేమన్నారు.అవినీతి అంటే కేవలం వ్యవస్థల సొమ్మును దోచుకోవడమే కాదు వ్యవస్థలో పనిచేస్తునంత సేపు ఎన్ని తప్పుడు లెక్కలతో సంపాదిస్తున్నామనేదే ప్రధానమన్నారు.ప్రభుత్వ సొమ్ముకు లెక్కలు తారుమారు చేయడమే లోతైన అవినీతిగా దానిని ప్రతి వ్యవస్థలోని నిజాయితీ గలిగిన అధికారులు మాత్రమే నియంత్రించగలరని వ్యవస్థల బాగు కోసం పోరాడే వ్యక్తులు ఎంత ప్రయాసపడినా శూన్యంతో సమాన మన్నారు.వ్యవస్థల్లోని లొసుగులు వ్యవస్థలలో పనిచేసే నిజాయితీ కలిగిన అధికారులకు మాత్రమే తెలుస్తాయని పై స్థాయి అధికారులు చేస్తున్న అవినీతిని కిందిస్థాయి అధికారులు ఎదిరించకపోతే వాటిని ప్రోత్సహించినట్టేనన్నారు.కిందిస్థాయి అధికారుల నిజాయితీలో ఉన్నత స్థాయి అధికారులు 10 శాతం కనపరచకపోవడం ఎంతటి దుర్మార్గమన్నారు.సొమ్మొకరిది సోకొక్కరిది అధికారం ఉన్నంతసేపు పైస సంపాదన మిన్నే మనసు కేంద్రీకృతం అవుతుంది తప్ప మనసుపెట్టి పనిచేసి పనికి తగ్గ పైసలు ఆశిద్దాం అన్న వ్యక్తిత్వం మాత్రం ప్రతి వ్యవస్థలో కేవలం రెండు శాతానికి మాత్రమే పరిమితమైపోయిందన్నారు.అవినీతి సొమ్మును తృణప్రాయంగా చూసేవాళ్లను నిజమైన ప్రజాస్వామ్యవాదులుగా ప్రభుత్వాల వారదులుగా ప్రజల నేస్తాలుగా పరిగణించి గౌరవించుకోవాలి అన్నారు.జీవనోపాధి కోసం పనిచేస్తున్న వాళ్ళ ఆదాయం కేవలం 1000 రూపాయలు అయితే దానికి పూర్తి భిన్నంగా జీవితాలను శాసిస్తూ ప్రభుత్వ కార్యాలయాలు నాశనం చేస్తూ పైసను సంపాదిస్తున్న వ్యక్తులు అధికారులు మహోన్నతులా... మూరు?లా.... పైస సంపాదన వ్యసనపరులా... ప్రభుత్వ కార్యాలయాల నాశనదారులా.... తేల్చుకుండని సవాల్ విసిరారు.

# దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు

**హైదరాబాద్,సెప్టెంబర్12(జై భీమ్ న్యూస్):**

గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు- చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు- చేయాలన్నారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీంతో పాటు- పుష్కరాల ఏర్పాట్లు-, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లు-, ముందస్తు సన్నద్ధతపై శు క్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు- మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద శాశ్వత ఘాట్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే సారి రెండు లక్షల మంది స్నానాలు చేసేందుకు వీలుగా ఘాట్లు ఉండాలని సూచించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి పరిసర ఇతర ఆలయాల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరీవాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతో పాటు- రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా తగిన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.అయితే, 2027లో జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి. ఇప్పటి నుంచి దాదాపు 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముంది. దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు- చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు- అన్ని ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్. ఇక, ప్రధాన ఆలయాల దగ్గర భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటు-ంది, ఆలయ పరిసరాల్లోని పుష్కర ఘాట్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు- అక్కడ శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే, రెండో ప్రాధాన్యంగా పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలి.. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు- వాహనాల పార్కింగ్, తాగు నీరుతో పాటు- భక్తులకు అవసరమైన వసతులన్నీ ఉండేలా ఎ÷-లాన్ చేసుకోవాలన్నారు. అలాగే, మహా కుంభమేళాతో పాటు- గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు- గోదావరి తీరం వెంట ఉన్న అన్ని ఆలయాలన్నింటినీ సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేయాలన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు. ఇక, పుష్కరాల ఏర్పాట్లకు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్ తో పాటు- అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలన్నారు. దక్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్రం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో పర్యాటక శాఖ, నీటి పారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పని చేయాలని రేవంత్ రెడ్డి అన్నారు.

# తెలంగాణలో దంచి కొడుతున్న వాన

**ఎక్కడికక్కడే నిలిచిపోయిన రవాణా సౌకర్యాలు**
**వాన బీభత్సం వరదల ఉధృతం ప్రజల్ని కునుకు నిద్ర పట్టకుండా చేస్తుంది**
**పత్తా కనిపించని ప్రభుత్వ అధికారులు**
**రోడ్లన్నీ వర్షం వరదలతో నిర్బంధం**
**సహాయక చర్యల్లో మళ్లీ పోలీస్ అధికారులే ఆపద్బాంధవులు**
**ఎడతెరిపి కురుస్తున్న వర్షాలకు ఎక్కడలేని ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు**
**డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

తెలంగాణ రాష్ట్రంలో గెరువివ్వకుండా కురుస్తున్న కుండపోత వర్షాల వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని డాక్టర్ బరిగెల శివ అన్నారు.కష్టమైన పరిస్థితులలో ప్రజలకు అండగానిలవాల్సింది ప్రభుత్వాలేనని దానికి భిన్నంగా కుండపోత వర్షాలు కురుస్తున్న ప్రతిసారి పోలీస్ అధికారులే ప్రజలను రక్షిస్తూ ప్రజల పాలిట ఆపద్బాంధవులుగా నిలుస్తున్నారన్నారు.రాజకీయ నాయకులు సహాయక చర్యలు చేపట్టాల్సిన సమయాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ సూచనలు ఇస్తున్నారు తప్ప సహాయపడుతున్న దాఖలాలు చాలా తక్కువన్నారు.వరద నీరుతో రోడ్లన్నీ నిర్బంధమై రవాణా సౌకర్యాలను తీవ్రంగా ఇబ్బంది పెడుతుండగా ప్రభుత్వ కార్యాలయాల్లో వర్షపు నీరు పూర్తిగా చేరిపోయి ప్రభుత్వ వ్యవస్థల పనితీరుకు తీవ్రమైన ఆటంకాలు సృష్టిస్తున్నాయన్నారు.పేద ప్రజల గుడిసెలు స్లమ్స్ ఏరియా కాలనీలు సిపిఎం గుడిసె వాసుల ఇండ్లన్నీ పూర్తిగా నీటిమట్టంతో మునిగే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.మొన్నటి వర్ష ప్రభావం దాడిని పూడ్చుకోకముందే మళ్లీ వర్షం దంచికొడుతుండడం తెలంగాణ ప్రజలకు తీరని నష్టాలను తెచ్చిపెడుతుందన్నారు. ఇంచుమించు పంటలు పూర్తిగా నష్టపోయాయని దానివల్ల రైతులు లోతైన స్థాయిలో పంట నష్టం భారాన్ని మోయాల్సి వస్తుందన్నారు.నిరంతరంగా కురుస్తున్న వర్షాల నుండి ప్రజలను రక్షించడానికి అన్ని శక్తులు ఏకమై ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఆహార పదార్థాలు మొదలుకొని ఆరోగ్య సమస్యలను తీర్చే నిత్యవసర వైద్య మందుల సదుపాయాలను అందుబాటులోనికి తేవాలన్నారు.ప్రభుత్వాలు పనితీరుకు తీవ్ర అంతరాయాలను కల్పిస్తున్న వర్షపాతం ప్రజల నష్టాలను వెంటాడి వెంటాడి వేధిస్తుందన్నారు.లోతైన ప్రాంతాలలో ఇరుక్కుపోయిన కాలనీలను అన్నిటిని కాపాడడం కోసం ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

**రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన ద్రౌపది ముర్ము**
**హాజరైన ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్12(జై భీమ్ న్యూస్):**

భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు-, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు, మాజీ ఉప రాష్ట్రపతులనూ ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, హమీద్ అన్సారీ తదితరులు కూడా హాజరయ్యారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పియూష్ గోయెల్, ధర్మేంద్ర ప్రదాన్ సహా పలువురు కేంద్ర మంత్రులు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ఎన్డీయే కూటమికి చెందిన నేతలు, ఎంపీలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఈనెల 9న జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తన సమీప ప్రత్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. దీంతో మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాష్ట్రపతి ముర్ము అప్పగించారు. ఆర్ఎస్ఎస్, జన్‌సంఘ్ లాంటి సంస్థలతో 16 ఏండ్లకే రాధాకృష్ణన్ రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా, 2003 నుంచి 2006 మధ్య అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన రాష్ట్రంలో 93 రోజుల పాటు 19 వేల కి.మీ రథయాత్ర నిర్వహించారు. 2024, జూలై 31న ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జార్ఖండ్ గవర్నర్‌గా ఏడాదిన్నర పాటు చేశారు. తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేశారు. 1998, 1999లో కోయంబత్తూర్ నుంచి ఆయన రెండుసార్లు ఎంపీగా చేశారు. అభిమానులు ఆయనను తమిళనాడు మోదీగా పిలుస్తారు.

# హ్యూమన్ ట్రాఫికంగ్ అండ్ బాండెండ్ లేబర్

**హైదరాబాద్,సెప్టెంబర్12(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ మీడియా అకాడమీ మరియు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా ఈనెల 16న మంగళవారం ఉదయం 10:00 గంటలకు 'హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు బాండెడ్ లేబర్' అంశాలపై ప్రత్యేక మీడియా వర్క్ షాప్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమం మీడియా ప్రతినిధులకు అవగాహన పెంపొందించేలా, ఈ నేరాల తీవ్రతను అర్థం చేసుకోవడం, బాధితుల పట్ల ప్రదర్శించే వైఖరి లక్ష్యంతో ఏర్పాటు చేసారు. ఈ వర్క్ షాప్‌లో 'హ్యూమన్ ట్రాఫికింగ్ బాండెడ్ లేబర్' బాధితుల పునరావాసం, న్యాయపరమైన, సమాజపరమైన మద్దతు అంశాలపై నిపుణులు ప్రసంగించ నున్నారు. అలాగే, మీడియా పాత్ర, బాధితుల గౌరవాన్ని కాపాడుతూ సమగ్ర కథనాలను తయారు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక చర్చలు జరుగుతాయి. సివిల్ సొసైటీ- ప్రతినిధులు, న్యాయ నిపుణులు, అనుభవజ్ఞులు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ వేదిక జర్నలిస్టులు, ఎడిటోరియల్ టీంలకు అత్యంత ఉపయోగకరంగా ఉండనుంది. తెలంగాణ మీడియా అకాడమీ ఈ సమస్యపై జర్నలిజానికి అవసరమైన అవగాహనను పెంచే లక్ష్యంతో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తూ వస్తోంది. ఈ రంగంలో దేశవ్యాప్తంగా చేసిన అవిశ్రాంత సేవను మనందరికీ పరిచయం చేస్తూ, న్యాయ వ్యవస్థతో కలిసి పని చేస్తోంది. ఈ వర్క్ షాప్‌లో పాల్గొనదలచిన మీడియా ప్రతినిధులు 15న మధ్యాహ్నం 1-00 గంట వరకు తమ పేరు, సంస్థ పేరు, హోదా మరియు పని చేస్తున్న ప్రదేశంతోపాటు- తమ మొబైల్ నెంబర్ ను ఈ కార్యాలయ మేనేజర్ సెల్ నెంబర్ 7093600977 కు వాట్సాప్ ద్వారా రిజిష్టర్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. ముందుగా నమోదు చేసుకున్న మొదటి 70 మంది జర్నలిస్టులకు మాత్రమే ఈ వర్క్ షాప్ లో పాల్గొనుటకు అనుమతించబడును.

# సంపాదకీయం

## దేశాన్ని దారిలో పెట్టాల్సిన బాధ్యత యువతదే !

ఒకప్పుడు జాతీయ రాజకీయాల్లో దక్షిణాది నేతలదే హవాగా ఉండేది. ఇప్పుడు అంతగా కనిపించడం లేదు. ముఖ్యంగా తెలుగు వారు జాతీయ రాజకీయాల్లో అరుదుగా ఉన్నారు. క్రమంగా ఒక్కొకరే కనుమరుగు అవుతున్నారు. కొత్త తరం రావాల్సి ఉన్నా రావడంలేదు. యువత రాజకీయాల్లో రాణించాల్సి ఉంది. దేశం అనేక సమస్యలు ఎదుర్కొంటున్న వేళ కొత్త తరాన్ని ఆహ్వానించాలి. రాజకీయాల్లో కూడా రిజర్వేషన్లు రావాలి. రిజర్వేషన్లు వస్తేనే పదవులు పట్టుకుని వేలాడుతున్న వారి స్థానంలో కొత్త రక్తం వస్తుంది. సర్పంచ్ నుంచి, ఎమ్మెల్యేలు, ఎంపిలకు కాలపరిమితి విధించుకోవాల్సి ఉంది. దేశం మూస పద్ధతిలో నడవడం వల్లనే బంగ్లాదేశం, నేపాల్‌లో తిరుగుబాట్లు వచ్చాయి. నేపాల్‌లో యువతే ముందుకు కదిలింది. రాజకీయ స్వార్థంతో తీసుకున్న నిర్ణయాలను నిరసించడం ద్వారా దేశాన్ని కదిలించారు. దేశం ఏదైనా పదవీకాంక్షతో చేస్తున్న రాజకీయాల వల్ల ఆ దేశం పురోగమించడం లేదు. మనదేశంలోనూ ఇలాంటి సమస్యలే ఉన్నాయి. వీటిని నిలదీయాల్సి ఉంది. అందువల్ల యువతరం కొత్త ఆలోచనలతో రాజకీయాల్లో అడుగు పెట్టాల్సి ఉంది. పివి నరసింహారావు, జైపాల్ రెడ్డి, పర్వతనేని ఉపేంద్ర, సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్ రెడ్డి లాంటి నేతల మరణం తరవాత అంతగా ప్రభావితం చేయగలిగిన నేతలు రావడం లేదు. వెంకయ్యనాయుడు పదవీ విరమణ తరవాత రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్నారు. దీంతో తెలుగువారి పాత్ర అంతకంతకూ కనుమరుగు అవుతోంది. ముఖ్యంగా జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి పాత్ర లేకుండా పోతోంది. పూర్వపు ఎన్‌డిఎలో చంద్రబాబు నాయుడు కన్వీనర్‌గా బాగానే రాణించారు. ఒకప్పుడు ప్రధాని, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగిన నేతలు ఇప్పుడు అక్కడ కనిపించడం లేదు. చక్రం తిప్పే స్థాయి నుంచి ..ఇప్పుడంతా తెరమరుగు అవుతూ వచ్చారు. గతేడాది సీతారాం ఏచూరి మరణం, మొన్నీ మధ్యనే వయోభారంతో సురవరం సుధాకర్ రెడ్డిల మరణంతో జాతీయస్థాయిలో నిలువగలిగిన నేతలు లేకుండా పోయారు. జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఎర్రసూరీడు ఏచూరీ కూడా అస్తమించి ఏడాది కావస్తోంది. ఇంతకాలం ఓ తెలుగు నేత ఉన్నాడన్న ధీమా ఉండేది. చిమ్మ చీకటిలో మిణుమిణుకుమంటూ కనిపించే మిణుగురు పురుగులా సీతారం ఏచూరీ కనిపించేవారు. ఆయన జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఒకప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణ, నీలం సంజీవరెడ్డి, పివి నరసింహారావు, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి వంటి ఉద్దండులు జాతీయ రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు. తరవాత జైపాల్ రెడ్డి, విద్యాసాగర్ రావు, వెంకయ్యనాయుడు, సురవరం సుధాకర్ రెడ్డి, సీతారాం ఏచూరిలు కనిపించేవారు. ఇప్పుడు ఒక్కొక్కరే అదృశ్యమవుతూ వచ్చారు. ఉపరాష్ట్రపతి పదవి విరమణ తరవాత వెంకయ్య నాయుడు కూడా జాతీయ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కరీంనగర్‌కు చెందిన సిహెచ్ విద్యాసాగర్ రావు కూడా గవర్నర్ పదవి తరవాత ఇంటికే పరిమితం అయ్యారు. సురవరం సుధాకర్ రెడ్డి కూడా సిపిఐ క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నాక, ఇటీవలే మరణించారు. నిజానికి కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో కొనసాగివుంటే మంచి నేతగా రాణించేవారు. ఆయన కూతురు కవితను జాతీయ రాజీయాల్లో కొనసగించినా ఆమె మంచి పట్టు సాధించేవారు. ఎందుకంటే కవిత మంచి ఇంగ్లీష్, హిందీ, ఉర్దూలలో మాట్లాడగలిగే సత్తా ఉన్న నేత. కానీ కెసిఆర్ ఎందుకనో ఆ వైపుగా ఆలోచించలేదు. ఇవాళ ఆమె ఢిల్లీ రాజకీయాల్లో ఉండివుంటే బిఆర్‌ఎస్‌కు ఇప్పుడీ దుర్గతి పట్టివుండేది కాదు. కెసిఆర్ స్వార్థ, కుటుంబ రాజకీయాల్లో పడిపోవడం వల్ల తనకున్న అవకాశాలను కోల్పోయారనే చెప్పాలి. తెలంగాణ సాధించిన తరవాత కుటుంబ రాజకీయాలను పక్కన పెట్టివుటే కెసిఆర్ అద్భుతంగా రాణించే వారు. భాషాపటిమ, వాక్చాతుర్యం కూడా అద్భుతంగా ఉన్న నేతగా కెసిఆర్ దేశ ప్రజలకు సుపరిచితం.కుటుంబ రాజకీయాలతో ఆయన తనకున్న ఇమేజ్‌ను దెబ్బ తీసుకున్నారు. లేకుంటే జాతీయ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగేవారు. నిబద్ధ రాజకీయాలు నడపకుంటే రాణించడం కష్టం. నిజాయితీ కూడా చాలా ముఖ్యం. అది లేకుంటే ఎంతటివారైనా కాల ప్రవాహంలో కొట్టుకు పోతారు. కెసిఆర్ తనయ కవిత కూడా మంచి వక్త. ఎంపిగా ఆమె బాగా రాణించారు. కానీ లిక్కర్ స్కామ్ ఆమె రాజకీయ ప్రస్థానంపై బురద జల్లింది. ఆ మరకను చెరిపేసుకోవడం అసాధ్యం. దీంతో ఆమె కూడా ఇక రాణించడం కష్టం. జాగృతి పేరుతో ఆమె రాజకీయాలు చేస్తున్నా..తెలంగాణలో ఆ కుటుంబం మొత్తం అవినీతి పంకిలంలో మునిగిన కారణంగా వారిని నమమడం కూడా కష్టమే. మొత్తంగా ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో తెలుగువారు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. దీనిని పూడ్చాల్సిన బాధ్యత మనపైనే ఉంది. జాతీయ రాజకీయాల్లో మనపాత్ర లేకుంటే ఉత్తరాది వారి పెత్తనం సాగనుంది. ఇప్పటికే బిజెపిలో కేవలం గుజరాత్ పెత్తనమే సాగుతోంది. దేశంపై వారిద్దరే అజమాయిషీ చెలాయిస్తున్నారు. అమిత్ షాకు ఇంగ్లీష్ అంతగా వచ్చినట్లు ఎక్కడా చూడలేదు. కానీ హోంమంత్రిగా నెట్టుకు వస్తున్నారు. జాతీయ రాజకీయాల్లో రాణించాలంటే హిందీ, ఆంగ్లంపై పట్టుతో ముందుకు సాగాల్సి ఉంటుంది. అలాగే దేశ రాజకీయాలను ఔపోసన పట్టాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. వాటిపై పోరాటం చేసే సత్తా ఉండాలి. అప్పుడే రాణించగలరు. తెలుగుదేశం నుంచి కేంద్ర విమానాయన మంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్మోహన్ నాయుడు కొంత లోటు పూడ్చే అవకాశాలు లేకపోలేదు. అయితే పార్టీ ఆయనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చినప్పుడే ఇది సాధ్యం. ఎందుకంటే రామ్మోహన్ నాయుడు కూడా బాగా చదువుకున్న వాడే కాకుండా యువకుడు. చంద్రబాబు ఆయనకు బాగానే ప్రోత్సాహం ఇస్తున్నారు. ఇంగ్లీష్, హిందీలపై బాగా పట్టు సాధించారు. సమస్యలపై అవగాహన ఉంది. అనర్గళంగా మాట్లాడే స్వభావం ఉంది. పార్లమెంటులో చర్చల్లో ఆయన బాగా రాణిస్తున్నారు. ఢిల్లీ స్థాయిలో పార్టీ వ్యవహారాల్లో కూడా రామ్మోహన్ నాయుడును ప్రోత్సహిస్తే తెలుగుదేశం పార్టీకి మంచి బలం లభించగలదు. తెలంగాణ కు చెందిన కెఆర్ సురేశ్ రెడ్డి కూడా మంచి వక్త. హిందీ, ఇంగ్లీష్‌లలో కూడా ఆయన దిట్ట. కానీ బిఆర్‌ఎస్ ఆయన వాణిని వినియోగంచు కోవడం లేదు. ఇకపోతే దక్షిణాదికే వస్తే...నిర్మలా సీతారామన్ కూడా మంచి వక్త. సమస్యలపై అవగాహన ఉన్న నేత. ఆంగ్లం, హిందీల్లో బాగా పట్టుంది. అయితే ఆమె కేవలం రబ్బర్ స్టాంప్ రాజకీయాలకు అలవాటు పడ్డారు. పార్టీ లైన్ కన్నా, మోడీ లైన్‌లోనే ఆమె మసలుకోవాల్సి ఉంది. ఈక్రమంలో యువత రాజకీయాల్లో రావడానికి మంచి అవకాశం ఉంది. అందుకు ప్రస్తుతం ఖాళీ కూడా ఉంది. దీనిని పూడ్చగలిగే సత్తా ఉన్న నేతలు ముందుకు సాగితే మంచిది.

## అంతర్జాతీయ పర్యాటకుల గమ్యస్థానంగా తిరుపతి

**తిరుపతి,సెప్టెంబర్12(జై భీమ్ న్యూస్):**

తిరుపతిని యాంకర్ హబ్‌గా చేసి జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడం, ప్రైవేట్ పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా శుక్రవారం తిరుపతిలోని తాజ్ హోటల్‌లో మంత్రి దుర్గేష్ అధ్యక్షతన రీజనల్ టూరిజం ఇన్వెస్టర్స్ సమ్మిట్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో జరుగుతున్న పర్యాటక రంగ అభివృద్ధి, పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు, పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పన, నూతన పర్యాటక పాలసీ 2024-29, పర్యాటక భూ కేటాయింపుల విధానం, పర్యాటక రంగానికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పాటు- పర్యాటకంగా తిరుపతిలో ఉన్న అవకాశాలను తెలియజేశారు. ఇన్వెస్టర్స్, హోమ్ స్టే ఆపరేటర్స్‌తో మంత్రి ప్రత్యేకంగా చర్చలు జరిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే దాదాపు రూ.12,000 కోట్లు- పర్యాటక పెట్టుబడులు సాధించామంటే ఇన్వెస్టర్లలో ప్రభుత్వంపై ఉన్న విశ్వాసం స్పష్టమవుతోందన్నారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ, టూరిజం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సాగు విస్తీర్ణంపై దెబ్బకొట్టిన వానలు

### యూరియా కష్టాలతో రైతుల కుదేలు

నిజామాబాద్,సెప్టెంబరు12(జై భీమ్ న్యూస్): జిల్లాలో ఈ వానకాలంలో అత్యధికంగా వరిసాగు చేశారని అధికారులు తెలిపారు. నిజాంసాగర్, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులు ముందే నిండడంతో ఆయకట్టులో పంటల విస్తీర్ణం భారీగా పెరిగింది. అయతే ఇటీవలి వర్షాలు రైతుల ఆశలపై నీళ్లు జల్లాయి. అనేక ప్రాంతాల్ల వరినీట మునిగింది. దీనికితోడు యూరియా కొరత కూడా రైతులను వేధిస్తోంది. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు నిండడంతో పంటల సాగు భారీగా పెరిగింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీగా ఈ పంటల విస్తీర్ణం పెరిగింది. ఆరుతడి పంటలకన్నా వరిసాగునే ఎక్కువమంది రైతులు చేశారు. జిల్లాలో పంటల విస్తీర్ణం పెరిగినట్లు ఈ క్రాప్ బుకింగ్ ద్వారా వ్యవసాయ అధికారుల సర్వే ద్వారా ప్రభుత్వానికి నివేదించారు. జిల్లాలో పంటల విస్తీర్ణం భారీగా పెరిగిన రుణాల పంపిణీ మాత్రం అనుకున్నవిధంగా జరగలేదు. ఇప్పటి వరకు 50శాతంలోపే రుణపంపిణీ చేశారు. జిల్లాలో భారీ వర్షాలు పడి పంటల విస్తీర్ణం పెరిగినప్పటికీ రుణ పంపిణీ మాత్రం లక్ష్యాలకు అనుగుణంగా జరగడంలేదు. మే నుంచి సెప్టెంబరు వరకు వానకాలం పంటల రుణాలు ఇవ్వాల్సి ఉన్న ఆగస్టు చివరి నాటికి 50శాతం రుణాలను కూడా పంపిణీ చేయలేదు. జూన్ నుంచి సెప్టెంబరులోపు వందశాతం పంట రుణాలను రైతులకు అందించాలని బ్యాంకుల వారీగా లక్ష్యాలను నిర్ణయించారు. దీనికితోడు ఇటీవల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వేసిన పంటలు నీట మునిగాయి. ఇప్పటి వరకు ఎన్నిమార్లు సమీక్షించినా వానకాలం పంట రుణాలు మాత్రంలక్ష్యం చేరలేదని అంటున్నారు లక్ష్యంలో 50శాతం మేరకు పంపిణీ చేశారు. ఈ నెలాఖరులో వానకాలం పంట రుణాల పంపిణీ కాలం ముగుస్తోంది. ఇంకా మూడు వారాలే గడువు ఉన్న ఇప్పటి వరకు మాత్రం ఏ బ్యాంకు కూడా లక్ష్యాలను చేరుకోలేదు. సెప్టెంబరు నెలంతా రుణాల పంపిణీ చేసిన 70శాతంలోపే పంట రుణాలు రైతులకు అందే అవకాశం ఉంది. బ్యాంకుల ద్వారా రుణాలు అందకపోవడం వల్ల రైతులు ఇతర మార్గాల్లో పంట రుణాలను తెచ్చుకుని పెట్టుబడి పెడుతున్నారు. ఇకపోతే ఆరుతడి పంటలపై ప్రభుత్వం ఎంతగా ప్రచారం చేస్తున్నా.. రైతులు వరికే మొగ్గు చూపుతున్నారు. వాణిజ్య పంటలు, సేంద్రియ పంటలకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీనికితోడు కోతుల భయంతో ఎక్కువమంది వరినే వేస్తున్నారు.జిల్లాలో అత్యధికంగా ఈ వానకాలంలో వరిసాగువైపు రైతులు మొగ్గుచూపారు. బోధన్ డివిజన్ పరిధిలో జూన్, జూలై నెలలో వరినాట్లు పూర్తిచేశారు. నిజామాబాద్, ఆర్మూర్ డివిజన్ పరిధిలో ఆగస్టు నెలలో ఎక్కువగా ఈ పంటను వేశారు. ఆరుతడి పంటలు ముఖ్యంగా మొక్కజొన్న, సోయా ఎక్కువగా సాగుచేశారు. వర్షాలు ఎక్కువగా ఉండడం వల్ల ఎక్కువ మొత్తంలో ఇతర పంటలను సాగుచేయలేదు. వర్షాలు ఉండడం వల్ల ఈ వానకాలంలో వరిసాగు ఎక్కువగా జరిగినట్లు ఏఈవోలు నిర్వహించిన క్రాప్ బుకింగ్ సర్వేలో బయటపడింది. ఈ వానకాలంలో పసుపు సాగు కూడా 22వేల ఎకరాల్లో చేశారని అంటున్నారు. .జిల్లాలో ఈ వానాకాలంలో సాగు బాగా పెరిగిందని జిల్లా వ్యవసాయ అధికారులు తెలిపారు. రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను శాఖ తరఫున చేశామన్నారు. శ్రీరామ్‌సాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులు నిండడం వల్ల భూగర్భ జలాలు భారీగా పెరిగాయి. భారీ వర్షాలతో అన్ని చెరువులు జూలై నెలలోనే నిండడంతో సెప్టెంబరు మొదటి వారం వరకు ఆరుతడి పంటలతో పాటు వరిసాగును ఎక్కువమంది రైతులు చేశారు. ఆరుతడి పంటలకు అవకాశం లేకపోవడంతో రైతులు వరిసాగువైపే మొగ్గుచూపారు. ఈ సంవత్సరం ఎక్కువ మొత్తంలో వరిసాగు కావడం వల్ల జిల్లా యంత్రాంగా నికి సవాల్‌గానే మారనుంది. ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం పెరగడం వల్ల ధాన్యం కొనుగోలు భారీ మొత్తంలో ఏర్పాటు చేస్తే తప్ప కొనే పరిస్థితి లేదు.

# జిల్లాల్లో కదులుతున్న బిఆర్‌ఎస్ పునాదులు

### ఆజ్యం పోస్తున్న కాషాయ నేతలు

**హైదరాబాద్,సెప్టెంబర్12(జై భీమ్ న్యూస్):**

పలు జిల్లాల్లో గులాబీదళం టిఆర్‌ఎస్‌లోనూ అసంతృప్తి జ్వాలలు కనిపిస్తున్నాయి. పైకి కనిపించనంతగా నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. పార్టీ అగ్రనేతల అవినీతి కారణంగా దాని పతనం స్పష్టంగా కనిపిస్తోంది. కాళేశ్వరం, ఫార్ములా రేస్, గొర్రెల కుంభకోణం, చెరువులు, మిషన్ భగీరథ ఇలా అన్ని కేసులకు సంబంధించి చర్చ గ్రామస్థాయిలో జోరుగా సాగుతోంది. నిప్పులేనిదే పొగరాదన్న రీతిలో సాగుతోంది. దీనికితోడు ఇక్కడా బిజెపి చాపకిందనీరులా మెల్లగా ఆజ్యం పోస్తోంది. అసంతృప్త నేతలను బుజ్జగిస్తోంది. ఈ అవినీతి పార్టీలో ఉంటూ సమాధానం చెప్పుకోలేక కిందిస్థాయిలో నేతలు అపసోపాలు పడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే బిఆర్‌ఎస్ పై అవినీతి బురద స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో పార్టీలో రెండోశ్రేణి నాయకత్వం కొంత ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. బిఆర్‌ఎస్‌లో మంత్రులు, మాజీమంత్రులు అసంతృప్తి రాగం వినిపిస్తున్న క్రమంలో జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కేసీఆర్ గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన జోగు రామన్న.. మంత్రిపదవి కోల్పోయాక పెద్దగా చురుకుగా ఉండడం లేదు. తొలిదశలో ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి నిర్మల్ ఎమ్మెల్యే ఇంద్రకరణ్‌రెడ్డికి మాత్రమే చాన్స్ దక్కింది. ఇప్పటికే ఇంద్రకరణ్, వేణుగోపాలాచారిలో బిఆర్‌ఎస్‌ను వీడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై బిజెపి వర్గాలు కన్నేసినట్లు సమాచారం. పదవులు లేకుండా,ప్రాధాన్యం లేకుండా ఉన్న నేతలపై బిజెపి నేతలు దృష్టి సారించారని సమాచారం. పలు జిల్లాల్లో బిసిలకు టిక్కెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్నా లేకున్నా పదవులు దక్కక పోవడంపై పలువురు నేతలు అసంతృప్తితో ఉన్నట్టుగా వార్తలు వెలువడ్డాయి. గులాబీ కోటలో ముళ్లు గుచ్చుకుంటున్నాయి. కొందరు మెల్లగా స్వరం పెంచుతున్నారు. బిజెపి గాలం వేస్తోందన్న భయాలు ఉన్నాయి. నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి జ్వాలలు ఎప్పుడైనా దహించే ప్రమాదం లేకపోలేదు. రాజకీయాల్లో ఎల్లకాలం ఒకేలా ఉంటారని అనుకోవడానికి లేదని అంటున్నారు. మొత్తంగా ఈ పరిస్థితిని బిజెపి జాగ్రత్తగా గమనిస్తోంది.ఈ నేపథ్యంలోనే పలువురు బిఆర్‌ఎస్ సీనియర్ నేతలు పార్టీని వీడతారని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతుంది. దీంతో కొందరు నేతలు మీడియాకు ముందుకు వచ్చి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. అలాగే మాజీ మంత్రి రాజయ్య కూడా కడియం శ్రీహరి లక్ష్యంగా తన అసంతృప్తిని వెళ్ల గక్కుతున్నారు. ఇప్పటికే బాహాటంగా విమర్శలు చేశారు. మొత్తంగా గులాబీకోటలో ఏదో జరుగుతుందన్న ప్రచారం మాత్రం ఊపందుకుంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పనిచేయడంతో పాటు పార్టీకి నమ్మిన బంటుగా ఉన్న పలువురు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నది నిజం.పార్టీ కోసం ఎంతచేసినా పక్కన పెడుతున్నారని ఆయన అనుచరులు వాపోతున్నారు. మొత్తంగా ఇప్పుడు అసంతృప్త నేతల వ్యవహారం జిల్లాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమని అంటున్నారు. బిజెపి నేతలు మాత్రం కాచుకుని కూర్చున్నారు. ఇకపోతే అవినీతి కేసుల్లో కెటిఆర్, హరీష్ రావులు అరెస్ట్ అయితే పరిస్థితి మరింత తారుమారు కావచ్చు.

# సమకాలీన రాజకీయాల్లో సమున్నత నేత

### దేశం కోసం పరితపించిన సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళి

**హైదరాబాద్,సెప్టెంబర్12(జై భీమ్ న్యూస్):**

సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మరణించి అప్పుడే ఏడాది పూర్తయ్యింది. గతేడాది సెప్టెంబర్ 12 మరణించిన ఏచూరి జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఆయన పోయిన ఏడాది లోపే ఇటీవల సిపిఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి కూడా వయోభారంతో గతించారు. కానీసీతారం మాత్రం అనూహ్యంగా మరణించారు. ఇకపోతే సీతారాం ఏచూరి మరణం తెలుగువారికి తీరని లోటు. నిబద్ధ రాజకీయాలకు ఆయన పెట్టింది పేరు. అహంకారం కనిపించని మృదుస్వభావిగా జాతీయ రాజకీయాల్లో రాణించారు. సిపిఎం లాంటి పార్టీకి సారథిగా రాణించడం ఆషామాషీ వ్యవహారం కాదు. సమకాలీన రాజకీయాల్లో మంచి పట్టు ఉండడంతో పాటు, పలు భాషల్లో ప్రావీణ్యం సంపాదించడం, ముక్కుసూటిగా మాట్లాడడం, అవసరమున్నంత మేరకే మాట్లాడడం ద్వారా జాతీయ రాజకీయాల్లో ఏచూరి తనదైన ముద్ర వేసారు. జీవితంలో ఆయన ఎక్కడా రాజీపడలేదు. దేశ సమస్యలపై పోరాటం విషయంలో ఆయన రాజీలేని ధోరణితోనే రాజకీయాలు సాగించారు. సంకీర్ణ రాజకీయాలలో సీపీఐ (ఎం) నిర్వహించిన పాత్ర ఎనలేనిది. దానిని ఏచూరి మరింతగా ముందుకు తీసికెళ్లారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం కాంగ్రెస్ నేత పి. చిదంబరంతో కలిసి కనీస ఉమ్మడి కార్యక్రమం ముసాయిదాను రూపొందించారు. 2004లో యూపీఏ ప్రభుత్వ ఏర్పాటు సమయంలో సంకీర్ణ కూటమి నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం ఆయన అలుపెరుగని పోరాటం చేశారు. 'భిన్నత్వంలో ఏకత్వం' అనే సిద్ధాంతాన్ని విశ్వసించారు. దేశంలో ఎక్కడ హింస జరిగినా దానికి వ్యతిరేకంగా గళం విప్పే వారు. పార్టీ అంతర్జాతీయ విభాగానికి ఏచూరి నేతృత్వం వహించారు. పలు సోషలిస్ట్ దేశాలలో పార్టీ మహాసభలు జరిగినప్పుడు సౌహార్ద ప్రతినిధిగా ఆయన హాజరయ్యేవారు.ఏచూరి 2005లో పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారు. అనేక కీలక అంశాలను పార్లమెంట్ దృష్టికి తెచ్చే వారు. ముఖ్యమైన విషయాలపై ప్రశ్నలు సంధించే వారు. పార్లమెంట్ సమావేశాలకు తరచూ అంతరాయం కలిగిస్తున్నారంటూ పాలక పక్షం విమర్శలు చేస్తుంటే 'సమావేశాలకు ఆటంకం కలిగిస్తున్నాయని ప్రతిపక్షాలను నిందించడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పించుకోలేదు' అని బదులిచ్చారు. పార్లమెంటును అడ్డుకోవడం ప్రజాస్వామ్యంలో చట్టబద్ధమైన పక్రియ అని చెప్పారు. భారత్-అమెరికా అణు ఒప్పందం కోసం సంప్రదింపులు జరుగుతున్న సమయంలో దానికి తమ పార్టీ విధించిన అన్ని షరతులను ఏచూరి రాజ్యసభలో ప్రస్తావించారు. జెఎన్‌యూ విద్యార్థిగా ప్రస్థానం మొదలు పెట్టిన సీతారం ఏచూరి సిపిఎం పార్టీకి జనరల్ సెక్రటరీగా అద్వితీయమైన భూమిక పోషించారు. భారత రాజకీయాల్లో తనకంటూ ఓ పేజీని లిఖించుకున్నారు. ఆయన పాత్ర చిరస్మరణీయం. ఏచూరి తెలుగువాడు కావడం మనకు గర్వకారణం.

# విశాఖవాసుల కొంగుబంగారం

### కనకమహాలక్ష్మి అమ్మవారు

**విశాఖపట్టణం,సెప్టెంబర్12(జై భీమ్ న్యూస్):**

శరన్నవరాత్రుల్లో విశాఖ శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపడతారు. విశాఖవాసుల కొంగుబంగారం శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారు. ఉత్తరాంధ్ర వాసులకే గాక సకల తెలుగు జనావళికి సత్యం గల తల్లిగా, కల్పవల్లిగా కోరిన వరాలిచ్చే అమృతమూర్తిగా భాసిల్లుతోంది. బంగారం కొన్నా వెండి కొన్నా తమ ఇంట వివాహ వేడుకలు జరుగుతున్నా బిడ్డ పుట్టినా విశాఖ ప్రాంతవాసులు ఆ విశేషాన్ని కనకమహాలక్ష్మికి నివేదించి, ఆశీస్సులు అందుకోవడం ఇక్కడి ఆచారం. ఇది గోపురం లేని గుడి. మూలవిరాట్టుకు భక్తులు స్వయంగా పూజలు నిర్వహించుకోవడం ఈ క్షేత్ర విశిష్టత. ఏ వేళలో అయినా దర్శించుకునేందుకు వీలుగా 24 గంటలూ తెరిచి ఉంచే ఆలయం ఇది. ఈ అమ్మవారిని సేవించుకున్నా, స్మరించుకున్నా సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని నమ్మకం. కనకమహాలక్ష్మి అమ్మవారు ఈ ప్రాంతాన్ని పాలించిన విశాఖ రాజుల ఇలవేల్పు. ఆమె నెలకొన్న ఈ ప్రాంతంలో ఒకప్పుడు విశాఖ రాజుల కోటబురుజు ఉండేదని, అందుచే తల్లి ఉన్న ఈ ప్రాంతాన్ని బురుజుపేటగా పిలుస్తున్నారు. కనకమహాలక్ష్మి ఆలయం మొదటి నుంచీ ప్రస్తుతం ఉన్న ప్రాంతంలోనే ఉంది. 1912 కాలంలో వీధి వెడల్పు చేస్తున్నప్పుడు అమ్మ వారి విగ్రహం కదపకుండా వీధి మధ్యలోనే ఉంచేసినా 1917లో రోడ్డు మధ్యబాగం నుంచి 30 అడుగుల దూరంలో ఒక మూలగా జరిపారు. అప్పుడే విశాఖలో ప్లేగు వ్యాధి ప్రబలింది. దీంతో ప్రజలు భయభ్రాంతులై అమ్మవారి విగ్రహాన్ని కదిలించడం వల్లే ఈ విపత్తు జరిగిందని భావించి అమ్మవారి విగ్రహాన్ని యథాస్థానంలోకి చేర్చారు. దాంతో ప్లేగు వ్యాధి తగ్గి జనం స్వస్థత చెంది ఇదంతా అమ్మవారి మహాత్మ్యం వల్ల జరిగిందన్న ప్రగాఢ విశ్వాసం ప్రబలింది. అప్పటి నుంచి ప్రజలు అమ్మవారికి ఇతోధికంగా పూజలు చేయడం ప్రారంభించారు. కాగా, ఈ గుడికి పైకప్పు కట్టడానికి జరిగిన ప్రయత్నాలు సఫలం కాలేదు. అంటే అమ్మకు అది ఇష్టం లేదని గ్రహించి ఆ తర్వాత ఆ ప్రయత్నాలను విరమించారు. అమ్మ సకల జనులకు అందు బాటులో ఉంటుంది. కనుకనే పూజలు చేసుకోవడానికి వచ్చిన భక్తులు ఎవరికి వారే అమ్మవారికి పసుపు, కుంకుమలతో పూజలు చేసి, కొబ్బరికాయలు కొట్టి నివేదించి సేవించుకొనే సంప్రదాయం ఉంది. ముఖ్యంగా స్త్రీలు అమ్మను ఐదవతనాన్ని ఇనుమడింప జేసే దేవతామూర్తిగా భావిస్తారు. అమ్మవారికి గురువారం ప్రీతికరమైన రోజు. ఆ రోజున తెల్లవారినది మొదలు రాత్రి వరకు అమ్మను దర్శించి పసుపు, కుంకుమలతో పూజించి నారికేళం సమర్పించడానికి వచ్చే భక్తులకు అంతుండదు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రజల సహకారం అవసరం






### డిఎంహెచ్‌ఓ అప్పయ్య

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండ జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న చర్యలకు తోడ్పాటు అందించకపోతే సీజనల్ వ్యాధుల నియంత్రణ కష్టతరమవుతుంది. ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తప్పనిసరి" అని సూచించారు. శుక్రవారం ఆయన హాసన్ పర్తి పీహెచ్‌సీ పరిధిలోని భీమారం సదానంద కాలనీలో డెంగ్యూ నియంత్రణ చర్యలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

**పాజిటివ్ కేసు పరిశీలన..**

ఇటీవల అక్కడ నమోదైన డెంగ్యూ పాజిటివ్ కేసు వ్యక్తిని స్వయంగా పరిశీలించి, వైద్యసేవల అందజేతపై వైద్యాధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. బాధితుడికి అందిస్తున్న చికిత్స పద్ధతులు, తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలించారు. పరిసర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న పైరిత్రం స్ప్రే, యాంటీ లార్వా ట్రీట్మెంట్ను గమనించారు. ఫీవర్ సర్వేలో ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు ఇళ్లను సందర్శించి సమాచారాన్ని సేకరించడం ఆయనను ఆకట్టుకుంది. ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని ఎలా అమలు చేస్తున్నారో పరిశీలించారు. కొన్ని ఇండ్లను సందర్శించి, ప్రజలకు నేరుగా అవగాహన కల్పించారు. ప్రజలకు సూచనలు డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ... వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీ సిబ్బంది కలసి పరిశుభ్రత, లార్వా నియంత్రణ చర్యలు చేపడుతున్నారు. కానీ ప్రజల భాగస్వామ్యం లేకుండా ఈ యుద్ధం గెలవలేం. ఇంటి వెనుకభాగం, పైకప్పులు, కాలీ ప్లాట్లు, పాత పాత్రలు, టైర్లు, డబ్బాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలి. చెట్ల పొదలు విరివిగా పెరిగి ఉండకూడదు. ఒక్కో కుటుంబం తమ పరిసరాలను స్వచ్ఛంగా ఉంచితేనే డెంగ్యూ, మలేరియా వంటి దోమల వ్యాధులను నివారించగలం. జ్వరం వచ్చినపుడు ఆలస్యం చేయకుండా సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి. వైద్యులు, ఆరోగ్య సిబ్బంది అందించే సేవలను వినియోగించుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు, హాసన్ పర్తి మండల వైద్యాధికారి డాక్టర్ భార్గవ్, భీమారం ఎమ్ఎల్‌హెచ్‌పి డాక్టర్ మానస, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, సబ్ యూనిట్ అధికారి ఖాదర్ అబ్బాస్, హెల్త్ సూపర్వైజర్ లచ్చు, హెల్త్ అసిస్టెంట్లు కమలాకర్, సంతోష్, ఏఎన్ఎంలు స్వరూపరాణి, ప్రశాంతి, ఆశా వర్కర్లు, అర్బన్ మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యేక అవగాహన బాక్స్..**

డెంగ్యూ నివారణకు 5 సూచనలు... నిల్వ నీటిని ప్రతివారం ఖాళీ చేసి శుభ్రం చేయాలి. గదులు, పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి. ఉదయం %-% సాయంత్రం సమయంలో మశకనివారిణి కాయిల్ / క్రీమ్ వాడాలి. జ్వర లక్షణాలు కనపడితే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించి, దోమల పెంపకానికి అవకాశం ఇవ్వకూడదు.

# మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ హృదయాలను తాకిన మానవీయ స్పందన

**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**



అర్ధరాత్రి వానలో యూరియా లారీలు గోదాంల వద్దకు చేరుకున్న వేళ రైతులకు తెల్లవారకముందే ఎరువులు అందాలనే తపనతో లోడింగ్ పనులు కొనసాగుతున్నా, హమాలీల కొరతతో ఆలస్యం ఈ పరిస్థితి తెలుసుకున్న జిల్లా ఎస్పీ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని కూలీలతో మమేకమై ప్రోత్సాహం మీ చెమట సుక్క రైతు పొలాలను తడిపే గంగ" అంటూ హమాలీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఎస్పీ ఉన్నతాధికారి నుండి ఇలాంటి మానవీయ స్పందన విని కూలీల కన్నీరు తడిసిన క్షణం.

**సంఘటన వివరాలు..**

మహబూబాబాద్ జిల్లాలో ఎరువుల సరఫరాలో భాగంగా అర్ధరాత్రి గోదాంల వద్దకు లారీలు వరుసగా చేరుకున్నాయి. ఉదయానికి రైతులకు ఎరువులు అందించాలనే తపనతో లోడింగ్ పనులు వేగంగా సాగుతున్నాయి. అయితే హమాలీల కొరత కారణంగా పని ఆలస్యమైంది. ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తక్షణమే గోదాం ప్రాంగణానికి చేరుకుని నేరుగా లోడింగ్ పనులు చేస్తున్న హమాలీలను కలిశారు.

**ఎస్పీ సందేశంతో ఫిదా అయినా హమాలీలు..**

భుజాలపై చేయి వేసి ఆప్యాయంగా మాట్లాడుతూ ఎస్పీ సోదరా.. మీ కష్టం నాకు తెలుసు. ఎండనక, వాననక మీరు శ్రమిస్తేనే మన రైతులకు యూరియా అందుతుంది. మీరు కార్చే చెమట సుక్కా, ఈ నల్ల రెగడి పొలాలను తడిపే గంగతో సమానం." అదే సమయంలో కొంతమంది అధికారులు పనులు తొందరగా పూర్తి కావాలని కాస్త కఠినంగా మాట్లాడి ఉండవచ్చు. కానీ వారి ఉద్దేశం రైతుల కోసమే. ఆ మాటలు మీ మనసు నొప్పించి ఉంటే, ఒక అన్నగా నేను మీకోసం క్షమాపణ కోరుతున్నాను. ఈ మాటలు విన్న హమాలీల కళ్లల్లో నీళ్లు తిరిగాయి. తమ శ్రమను గుర్తించి క్షమాపణ చెప్పిన ఎస్పీ మానవీయ వైఖరితో వారి హృదయాలు ద్రవించాయి. మేము మీ వెంటే ఉన్నాం సార్! అంటూ పిడికిలి బిగించారు.

**ప్రజల రోల్ మోడల్‌గా ఎస్పీ...**

రైతుల కోసం రాత్రింబవళ్లు శ్రమించే హమాలీలతో మమేకమై, వారి గౌరవాన్ని కాపాడిన ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ జిల్లాకే కాదు రాష్ట్రానికే ఒక రోల్ మోడల్ అధికారిగా నిలిచారు.

# వరంగల్ డి.సి.సి.బి బ్యాంక్ సమీక్ష సమావేశం






**జై భీమ్ న్యూస్ వరంగల్**

వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర కో - ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అధ్యక్షతన డి.సి.సి.బి బ్యాంక్ మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు.. నిర్దేశించిన టార్గెట్స్ అన్నింటిని గడువు లోగా సాధించాలని, ప్రతి నెల వారీగా వ్యక్తిగత పెర్ఫార్మన్స్ ఇంప్రూవ్ అవ్వని యెడల తగిన చర్యలు తీసుకోవాలని సీఈఓ ని ఆదేశించినారు. సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న రుణాలను కూడా లీగల్ గా కవర్ చేసి రికవరీ చేసి సంఘాలను పటిష్టం చేయాలని సూచించారు. ఐ.ఆర్.ఎ.సి నామ్స్ కి లోబడి 31.03.2025 సంవత్సరానికి గాను నిరార్ధక ఋణాలుగా వర్గీకరించబడిన మొండి బకాయిలను రికవరీ చేయాలనీ మేనేజర్లను ఆదేశించడం జరిగింది. ఎన్.పి.ఎ 2% లోబడి టర్నోవర్ 2500 కోట్లకు చేరుకునేలా ప్రయత్నం చేయాలని అన్నారు. ప్రతి నెల ఖాతాధారులతో సమావేశాలు నిర్వహిస్తూ వారి సలహాలను తీసుకుంటూ మంచి సర్వీసులు అందించాలని సూచించారు. జాయింట్ లైబిలిటీ గ్రూప్స్ అండ్ ప్రెట్టి ట్రేడర్స్ లోన్స్ లకు ఇచ్చిన ఓ.టీ.ఎస్ స్కీమ్ ను అందరు బాకీదారులకు తెలియచేసి సాధ్యమైనంథ వరకు రికవరీ చేయాలని ఆదేశించినారు. ఈ ఆర్థిక సంవత్సరం మన బ్యాంకు ని రాష్ట్ర స్థాయిలో రెండవ పోసిషన్ కి తీసుకురావాలని ఆదేశించారు. తదుపరి జరగబోయే నాబార్డ్ వారి ఇన్స్పెక్షన్ నందు కూడా మన బ్యాంక్ ఎ కేటగిరీ పొందడానికి అందరూ ఆర్బీఐ మరియు నాబార్డ్ వారి ఆదేశాలను పటిస్తూ బ్యాంక్ అబివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్,జిఎంలు ఉషాశ్రీ ,పద్మావతి,డీజీఎం అశోక్,ఏజిఎంలు మధు,గొట్టం స్రవంతి, బోడ రాజు,గంప శ్రవంతి,కృష్ణ మోహన్,డిఆర్ ఓఎస్డీ విజయ కుమారి,వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు..

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా






**జై భీమ్ న్యూస్ వరంగల్**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈ.వీ.ఎం.ల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణితో కలసి శుక్రవారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చిన ఈ.వీ.ఎం.లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా హైకోర్టు ఉత్తర్వుల ననుసరించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పార్లమెంట్ ఎన్నికలలో వినియోగించిన ఈవీఎంలను భద్రపర్చిన గోదాంను కూడా పరిశీలించి, జిల్లా వేర్ హౌజ్‌కు తరలించారు. ఈ తనిఖీలో ఆర్డీఓలు సత్యపాల్ రెడ్డి, రమాదేవి, తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బి. ఎస్.పి నుండి అనిల్, టిడిపి నుండి శ్యామ్, ఏ.ఐ.ఎం.ఐ.ఎం, నుండి ఫైజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కే.యూ ఇంటర్ కాలేజియేట్ కబడ్డీ ఫైనల్స్‌లో ఖమ్మం ఎస్.ఆర్.అండ్ బి.జి.ఎన్.ఆర్.డిగ్రీ కాలేజీ విజయం





**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఇంటర్ కాలేజియేట్ కబడ్డీ టోర్నమెంట్ ఫైనల్ పోటీలో ఖమ్మం, ఎస్.ఆర్.అండ్ బి.జి.ఎన్.ఆర్. డిగ్రీ కాలేజీ జట్టు ఘనవిజయం సాధించింది. హనమకొండకు చెందిన వాగ్దేవి కాలేజీ జట్టుతో జరిగిన ఉత్కంఠభరిత పోటీలో కేవలం రెండు పాయింట్ల తేడాతో, ఖమ్మం జట్టు విజేతగా నిలిచింది. ఈ ఫైనల్ మ్యాచ్ 12వ తేదీ (శుక్రవారం) ఉదయం, విశ్వవిద్యాలయ క్రీడా మైదానం లో వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ నేతృత్వంలో నిర్వహించబడింది. మ్యాచ్‌లో ఖమ్మం జట్టు 28 పాయింట్లు, వాగ్దేవి జట్టు 26 పాయింట్లు సాధించాయి. విజేత జట్టు కు మొదటి బహుమతి మరియు రన్నరప్ జట్టు కు రెండవ బహుమతి లను స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్‌లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎస్. కుమారస్వామి, తదితరులు జత్య, కిరణ్ గౌడ్, సోమన్న, పాషా, పల్లవి, సుమన్, బుచ్చన్న, అన్వేష్ పాల్గొన్నారు.

# కర్నాటకలో మళ్లీ కులగణన

బెంగళూరు :రాష్ట్రంలో మళ్లీ కొత్తగా కులగణన చేపట్టనున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. గతంలో ఇచ్చిన నివేదికను అంగీకరించబోమని.. సెప్టెంబరు 22 నుంచి అక్టోబర్ 7 మధ్య మళ్లీ కులగణన చేపడతామని వెల్లడించారు. గతంలో చేపట్టిన కులగణన సమాచారం దాదాపు పదేళ్ల కిందటిది గనక ప్రస్తుతం సమాజంలోని వాస్తవాలను తెలుసుకోవడానికి కొత్తగా సర్వే అవసరమని ఆయన అన్నారు. సమాజంలో అనేక కులమతాలతో పాటు- సామాజిక అసమానతలు కూడా ఉన్నాయి. దేశంలోని ప్రజలంతా సమానమేనని.. ప్రజలందరికీ సమాన సామాజిక న్యాయం జరగాలని రాజ్యాంగం చెబుతోంది. దాని ప్రకారమే.. ప్రజల మధ్య అసమానతలను తొలగించి ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు సృష్టించే దిశగా ముందడుగు వేయడానికి మేము నిర్వహించే నూతన సర్వే ఉపయోగపడుతుందని సిద్ధరామయ్య తెలిపారు. 2015లో కర్ణాటక వెనకబడినవర్గాల కమిషన్ జస్టిస్ కాంతరాజ నేతృత్వంలో కులగణన చేపట్టగా, ఈ డేటా ఆధారంగా కె.జయప్రకాశ్ హెగ్డే నేతృత్వంలో పూర్తిస్థాయి నివేదిక తయారుచేసి గతేడాది సర్కారుకు సమర్పించిన విషయం తెలిసిందే.

# ఈనెల 14న ఎన్డీఏ, సిడిఎస్ పరీక్ష

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న నేషనల్ డిఫెన్స్ అకాడమీ( ఎన్డీఏ ), కంబైన్డ్ డిఫెన్స్ అకాడమీ సర్వీసెస్( సీడీఎస్) పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో ఏర్పాటు చేసిన పలు పరీక్షా కేంద్రాలలో ఎన్డీఏ, సీడీఎస్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సిడిఎస్ పరీక్ష, వడ్డేపల్లి లోని ప్రభుత్వ పింగిలి మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్డీఏ పరీక్ష జరుగుతుందని, అందుకు తగిన ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. 14వ తేదీన ఉదయం 10 నుండి 12:30 వరకు ఎన్డీఏ మొదటి సెషన్ పరీక్ష, మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు రెండో సెషన్ పరీక్ష జరుగుతుందన్నారు. అదేవిధంగా అదే రోజున సిడిఎస్ పరీక్ష ఉదయం 9 నుండి 11:00 గంటల వరకు మొదటి సెషన్ పరీక్ష, రెండో సెషన్ పరీక్ష మధ్యాహ్నం 12:30 నుండి 2:30 వరకు జరుగుతుందని, మూడో సెషన్ పరీక్ష సాయంత్రం 4:00 నుండి 6 గంటల వరకు జరుగుతుందన్నారు. సిడిఎస్ పరీక్ష కు 207 మంది, ఎన్డీఏ పరీక్షకు 410 రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులు కు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద, వాటి పరిసరాల చుట్టూ 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాలలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని, విద్యుత్తు శాఖ అధికారులు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని సూచించారు. ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఏసీపీ నరసింహారావు, టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, పోస్టల్ శాఖ అధికారి శ్రీనివాస్, పింగిలి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమౌళి, పరీక్షా కేంద్రాల సూపర్వైజర్లు, రూట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



## బాల బాలికల సృజనాత్మకతను వెలికి తీయడానికి కళా ఉత్సవం





హనుమకొండ డి.ఇ.ఓ డి.వాసంతి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పాఠశాల స్థాయి విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ప్రతి సంవత్సరం కళా ఉత్సవంను ఘనంగా నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి తెలిపారు. హనుమకొండ లష్కర్ బజార్ ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం జిల్లా స్థాయి కళా ఉత్సవాన్ని డి.ఇ.ఓ వాసంతి దీపప్రజ్వలన చేసి ప్రారంభించారు. కళా ఉత్సవం ప్రాధాన్యతలో పాఠశాల విద్యార్థులలో కళలు, సంస్కృతిని ప్రోత్సహించడమే కాకుండా, వారిలోని సృజనాత్మకతను వెలికితీసి రాష్ట్రస్థాయికి తీసుకువెళ్ళడమే ఈ ఉత్సవం ఉద్దేశమని డి.ఇ.ఓ పేర్కొన్నారు. పోటీల విభాగాలలో ఈ సంవత్సరం 12 అంశాలలో పోటీలు నిర్వహించగా, 14 మండలాల నుండి 93 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాలల్లో టీచర్ల వద్ద, ప్రొఫెషనల్ కళాకారుల వద్ద అభ్యాసం పొందిన విద్యార్థుల ప్రతిభను న్యాయనిర్ణేతలు పరిశీలించి రాష్ట్రస్థాయికి విజేతలను ఎంపిక చేశారు.

**పోటీల్లో విజేతల వివరాలు..**

సంగీతం విభాగంలో ఓకల్ మ్యూజిక్ సోలో - వి. రాధమణి %-% సెయింట్ గాబ్రియల్ స్కూల్, కాజీపేట. ఓకల్ మ్యూజిక్ గ్రూప్ - ప్రాక్టీసింగ్ హై స్కూల్, లష్కర్ బజార్ %-% జి. సహస్ర బృందం. వాయిద్య సంగీతం (స్ట్రింగ్ అండ్ విండ్ సోలో) - డి. జాన్ వెస్లీ %-% జడ్పిహెచ్ఎస్, హసన్ పర్తి. వాయిద్య సంగీతం (పెర్కషన్ సోలో): ఎం. శ్రీహాన్స్ %-% సెయింట్ గాబ్రియల్స్ స్కూల్. వాయిద్య సంగీతం గ్రూప్ - టి.జి.ఆర్.జె.సి బాయ్స్, వేలేరు %-% ఎం. వినయ్ బృందం. నృత్యం విభాగం సోలో డ్యాన్స్ - కూచన మైత్రి తేజల్ %-% ఆల్ ఫోర్స్ జూనియర్ కాలేజ్, హనుమకొండ. గ్రూప్ డ్యాన్స్ - జి.జి.హెచ్.ఎస్, లష్కర్ బజార్ %-% లీనిస్ర బృందం. థియేటర్ విభాగం గ్రూప్ థియేటర్ - సెయింట్ థెరిస్సా స్కూల్, ఆత్మకూరు %-% బి. జ్యోతిక బృందం. దృశ్యకళలు - సోలో 2డి- వి. జ్యోతిక %-% కేజీబీవీ, కమలాపూర్ సోలో - కే. రాహుల్ చంద్ %-% జడ్పిహెచ్ఎస్, భీమారం గ్రూప్- పి. శ్రీహిత, జి. లాస్య బృందం %-% టీజీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జె.సి, శాయంపేట. సాంప్రదాయ కథలు - ఎం. అనూష, శ్రీనిధి %-% టీజీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జె.సి, శాయంపేట. ఈ కార్యక్రమంలో డాక్టర్ బందారు మన్మోహన్ (గుణాత్మక విద్య కో-ఆర్డినేటర్), శ్రీనివాస స్వామి (జిల్లా సైన్స్ అధికారి), నెహ్రూనాయక్ (ఎంఈఓ, హనుమకొండ), మధుసూదన్ రెడ్డి (సోషల్ స్టడీస్ ఫోరం అధ్యక్షులు), శ్రీనివాసరెడ్డి (పీ.ఎం శ్రీ ప్రాక్టీసింగ్ హై స్కూల్, లష్కర్ బజార్ ప్రధానోపాధ్యాయులు), జగన్ (ప్రాక్టీసింగ్ లష్కర్ బజార్ హై స్కూల్ హెడ్మాస్టర్), ధర్మయ్య (ప్రాక్టీసింగ్ లష్కర్ బజార్ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్), వివిధ విభాగాల కన్వీనర్లు, ఇంచార్జీలు, న్యాయనిర్ణేతలు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఇక కుల ధ్రువీకరణ పత్రాల జారీ సులభం

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణలో కుల ధ్రువీకరణ పత్రాలను పొందడం ఇకపై మరింత సులభతరం కానుంది. ప్రత్యేక కేసులు మినహా, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పౌరులు ఇప్పుడు "మీ సేవ" కేంద్రాల్లోనే నేరుగా కుల ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చు.

**కొత్త మార్పులు ఎందుకు?**


ఇంతకు ముందు ప్రతి దరఖాస్తుకూ తహసీల్దార్ ఆమోదం తప్పనిసరిగా ఉండేది. దీని వలన ధ్రువీకరణ పత్రాలు జారీ కావడంలో జాప్యం ఏర్పడేది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలపై "మీ సేవ" విభాగం సీసీఎల్ఏ, బీసీ-ఎస్సీ సంక్షేమ శాఖలు, జిల్లా కలెక్టర్లు, తహసీల్దార్లతో పలు దఫాలుగా సమావేశాలు జరిపి తాజా నిర్ణయం తీసుకుంది. ఈ మార్పు 15 రోజుల క్రితమే ప్రయోగాత్మకంగా అమలు చేయగా, ఇప్పటివరకు 17,571 మంది పౌరులు ఈ సేవను విజయవంతంగా వినియోగించుకున్నారు. ప్రతి సంవత్సరం సుమారు 20 లక్షల మంది కుల ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేస్తారని అంచనా. కొత్తగా జారీ చేసే సర్టిఫికెట్‌లో గతంలో ఆమోదించిన అధికారి పేరు, తిరిగి జారీ చేసిన తేదీ ప్రత్యేకంగా ముద్రించబడుతుంది.

**ప్రత్యేక కేసులలో...**

కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో (ఉదా: హిందూ ఎస్సీ నుంచి క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తి బీసీ-సీ కిందకు వస్తే) మాత్రం, జీవో ఎంఎస్ నం.3, తేదీ 9.9.2020 ప్రకారం పాత విధానం ప్రకారం తహసీల్దార్ ఆమోదం అవసరం ఉంటుంది.

**పౌరులు సేవ ఎలా పొందాలి..**

పాత సర్టిఫికెట్ నంబర్ తెలిసి ఉంటే మీ సేవ కౌంటర్‌లో నంబర్ ఇవ్వగానే కొత్త ప్రింట్ అవుట్ పొందవచ్చు. సర్టిఫికెట్ నంబర్ తెలియకపోతే మీ జిల్లా, మండలం, గ్రామం, ఉపకులం, పేరు ఆధారంగా సిబ్బంది శోధించి పత్రాన్ని జారీ చేస్తారు. మరిన్ని వివరాలకు సమీపంలోని "మీ సేవ" కేంద్రాన్ని సంప్రదించవచ్చు. లేదా అధికారిక మీ సేవ వెబ్‌సైట్లో వివరాలు తెలుసుకోవచ్చు. మీ సేవ కమిషనర్ రవికిరణ్ పౌరులకు ఈ సౌకర్యాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.




## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 44 మందికి జరిమానా



వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే సుజాత

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన 04 మంది డ్రైవర్లను పట్టుకుని, వారిపై కేసులు నమోదు చేయగా, వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం ఒక్కొక్కరిపై రూ.2,000/- చొప్పున జరిమానా విధించారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 44 మందిని అదుపులోకి తీసుకుని, మొత్తంగా రూ.43,100/- జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. సుజాత మాట్లాడుతూ "ప్రజల ప్రాణాలు, రక్షణ దృష్ట్యా ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం కఠినంగా నిషేధించబడింది. ఉల్లంఘన చేసిన వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయి" అని హెచ్చరించారు.

## జిల్లా గౌరవం పెంచిన ఆకవరం శ్రీనివాస కుమార్

గెజిటెడ్ అధికారుల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నిక



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండ జిల్లా ఖజానా అధికారి ఆకవరం శ్రీనివాస కుమార్ జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల ఉద్యోగ సంఘాల నేతలు, అధికారుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.జిల్లా జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నాయకులు ఆయన కార్యాలయం లో కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఆకవరం శ్రీనివాస కుమార్ నాయకత్వం ద్వారా జిల్లా గెజిటెడ్ అధికారుల సమస్యలు పరిష్కారం పొందుతాయని, ఉద్యోగుల సంక్షేమం మరింతగా వృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు అన్నారు. జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, కోశాధికారి పనికెల రాజేష్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, ఖజానా శాఖ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, అన్వర్, చంద్రశేఖర్ కేంద్ర సంఘం నేతలు రాము నాయక్, లక్ష్మి ప్రసాద్ జిల్లా నేతలు రాజమౌళి, సురేష్, రాజేష్ ఖన్నా, రాజీవ్, ప్రణయ్, అశోక్, వెంకన్న, శివ, వెంకట్రాం రెడ్డి, రమేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## గాడిపెల్లి ఇండ్లు కోల్పోయిన భూ నిర్వాసితులతో సమీక్ష సమావేశం



**జై భీమ్ న్యూస్ వరంగల్**

వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం మామునూర్ ఎయిర్పోర్ట్ నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన గాడిపెల్లి గ్రామ భూనిర్వాసితులతో ఏర్పాటు చేసిన ఆర్ఎన్ఆర్ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి గార్లు పాల్గొన్నారు. ఈ ఆర్ ఎన్ ఆర్ సమీక్షలో లో ఇండ్లు కోల్పోయినా 12 మంది భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించే తీరు పై సమీక్ష నిర్వహించదమైనది. ఈ సమీక్ష లో ఇండ్లు కోల్పోయినా వారి సందేహాలను నివృత్తి చేసేందుకు ఈ సమీక్ష నిర్వహించడమైనది. ఆర్ ఎన్ ఆర్ సమీక్షలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఖిల వరంగల్ తాసిల్దార్ శ్రీకాంత్, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్ సంబంధిత సిబ్బంది మరియు భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

## ఈ రోజు కమలాపూర్ మండలంలో కొన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఏఈ రాములు

**హన్మకొండ జిల్లా (కమలాపూర్)జై భీమ్ న్యూస్**

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ పనులు, శనిగరం 33 కేవీ పెద్ద లైన్‌లో చెట్ల కొట్టుట కార్యక్రమం ఈ పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో తాత్కాలిక అంతరాయం ఏర్పడనుంది. తేదీ: 13-09-2025 (రెండవ శనివారం) సమయం: ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు... విద్యుత్ సరఫరా నిలిచే ప్రాంతాలు శనిగరం సబ్‌స్టేషన్ పరిధి గ్రామాలు - శనిగరం, గోపాల్పూర్, నేరెళ్ల, లక్ష్మీపురం. గునిపర్తి సబ్‌స్టేషన్ పరిధి గ్రామాలు - శ్రీరాములపల్లి, అంబాల, గునిపర్తి. వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు. విద్యుత్ అంతరాయం సమయంలో అవసరమైన పరికరాలను ముందుగానే ఛార్జ్ చేసుకోవాలి. వ్యవసాయ మోటార్లు, విద్యుత్ పరికరాలు ఆఫ్ చేసి ఉంచాలి, అనుకోకుండా విద్యుత్ వచ్చినప్పుడు సమస్యలు రాకుండా. వ్యాపార సంస్థలు, ఆసుపత్రులు వంటి అవసరమైన చోట జనరేటర్/యూపీఎస్ సదుపాయాలు ముందుగానే సిద్ధం చేసుకోవాలి. సాధ్యమైనంత వరకు విద్యుత్ నిలిపే సమయానికి ముందు అవసరమైన పనులను పూర్తి చేసుకోవాలి.

**విద్యుత్ శాఖ విజ్ఞప్తి..**

ప్రజల సహకారంతో ఈ పనులను వేగంగా పూర్తి చేసి, సమయానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించబడుతుంది అని విద్యుత్ శాఖ ఏఈ రాములు కమలాపూర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నేపాల్‌లో దారుణ ఘటన

**న్యూఢిల్లీ,సెప్టెంబర్12(జై భీమ్ న్యూస్) :**

పొరుగు దేశం నేపాల్ లో జడ్ జనరేషన్- యువత నిర్వహిస్తున్న ఆందోళనలు తారాస్థాయికి చేరాయి. ఆర్మీ కంట్రోల్ లోకి తీసుకున్న తర్వాత పరిస్థితులు కాస్త చక్కబడినట్లే కనిపించినా.. అక్కడక్కడ నిరసనకారులు పేట్రేగిపోతున్నారు. నిరసనల్లో భాగంగా ఒక హోటల్ కు నిప్పు పెట్టడంతో.. భారత్ కు చెందిన మహిళ చనిపోవడం దిగ్భ్రాంతికి గురిచేస్తోంది.ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్ కు చెందిన రాజేశ్ గోలా అనే 57 ఏళ్ల మహిళ చనిపోయింది. టూర్ కు వెళ్లిన కుటుంబం హయత్ రెజెన్సీలో ఉండగా ఆందోళన కారులు నిప్పు పెట్టారు. హోటల్ మంటల్లో చిక్కుకోవడంతో దూకి పారిపోయే ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయినట్లు- ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. మంటలు పూర్తిగా వ్యాపించడంతో భయంతో ఒక్కసారిగా బిల్డింగ్ మీది నించి జంప్ చేసింది. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమె భర్త రాంవీర్ సింగ్ గోలా ఆమెను ఖాట్మండులోని త్రిభువన్ యూనివర్సిటీ ఆస్పత్రికి తరలించాడు. అప్పటికే ఆమె చనిపోయినట్లు- వైద్యులు ప్రకటించారు.

## జర్నలిస్టు సాంబశివరావుపై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి

**టియూడబ్ల్యుజే**

**ఖమ్మం జిల్లా జై భీమ్ న్యూస్**

కొనిజర్లలో యూరియా కోసం రైతులు పడుతున్న బాధను టి.వి ద్వారా ఈ సమాజానికి తెలియజేసే ప్రయత్నం చేసిన టి-న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి సాంబశివరావు పై పోలీసులు అక్రమ కేసు నమోదు చేయడాన్ని టియూడబ్ల్యుజే రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. రైతుల సమస్యను తెలియచేసే ప్రయత్నం చేయడమే జర్నలిస్ట్ సాంబశివరావు చేసిన నేరమా అని ప్రశ్నించింది. రిపోర్టర్ గా తన బాధ్యతను తాను నిర్వహిస్తుంటే పోలీసులే అతన్ని అడ్డుకొని, పైగా అయనపైనే కేసులు పెట్టడం శోచనీయం. కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడం పెరిగిపోతున్నాయి. జర్నలిస్టులపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయడం మీడియా స్వేచ్ఛను హరించడమేనని, ఇలాంటి అక్రమ కేసులను ప్రజాస్వామికవాదులు సైతం ముక్త కంఠంతో ఖండించాలని టియూడబ్ల్యుజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, టెంజు రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్ లు కోరారు. పోలీసులు టి- న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి సాంబశివ రావు పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఏర్పాట్ల పరిశీలన





**వరంగల్ జై భీమ్ న్యూస్**

చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో శుక్రవారం ఉదయం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రానున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాల ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయ పరిసరాలను పరిశీలించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు సూచించారు. ప్రమాణస్వీకారం కార్యక్రమం తరువాత ఆలయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో దేవాలయ ధర్మకర్తగా కటకం రాములు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమాన్ని సహాయ కమిషనర్ కార్యాలయ పర్యవేక్షకులు కె. కుమారస్వామి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్, మోతుకూరి మయూరి రామేశ్వర్ రావు, జారతి వెంకటేశ్వర్లు, పాలడుగుల ఆంజనేయులు, ప్రధానార్ధకులు శ్రీ భద్రకాళి శేషు, పర్యవేక్షకులు జి. కాంతికుమార్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పూర్తి కావస్తున్న బతుకమ్మ కుంట పనులు

**ఈసారి అక్కడే బతుకమ్మ ఉత్సవాలకు ప్లాన్**
**యాకుతుపురా ఘటనపై బాధ్యులపై చర్యలు**
**హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ**

**హైదరాబాద్,సెప్టెంబర్12(జై భీమ్ న్యూస్):**

బతుకమ్మ కుంట పనులు పూర్తి కావొస్తున్నాయని, త్వరలో సీఎం ఆధ్వర్యంలో బతుకమ్మ కుంట ప్రారంభిస్తాం అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నార . ఈసారి బతుకమ్మ పండుగ అక్కడే నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నాం అని కమిషనర్ తెలిపారు.సున్నం చెరువులో పనులు ఆపమని కోర్టు నుంచి ఎలాంటి ఆర్డర్ రాలేదన్నారు. ఇకపోతే యాకుత్‌పురాలో ఐదేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తూ ప్రమాదవశాత్తూ మ్యాన్ హోల్‌లో పడిపోయిన ఘటనపై హైడ్రా స్పందించింది. అయితే ఘటనపై వెంటనే గమనించిన బాలిక నాయనమ్మ, స్థానికులు సురక్షితంగా కాపాడారు. హైడ్రా సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ఘటనపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. యాకుత్‌పురా ఘటనపై రాజకీయపరంగా చేసే విమర్శలపై స్పందించను. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటాం అన్నారు. హైడ్రా వల్లే తప్పు జరిగిందని గుర్తించామని, ఘటనకు బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో ఉన్న మ్యాన్‌హోల్స్‌పై ఆడిట్ చేస్తున్నాం. మూతలు సరిగాలేనివి గుర్తించి.. సంబంధిత ఏజెన్సీకి సెక్రటరీ ద్వారా రిఫర్ చేస్తాం. జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, హైడ్రా మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేదు. బ్లేమ్ గేమ్ కాకుండా సమన్వయంతో ముందుకెళ్లాల్సి ఉందన్నారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్ ఇన్‌ఛార్జి ఈ ఘటనకు బాధ్యుడు.. అతనిపై చర్యలు తీసుకుంటాం. ఆ చుట్టుపక్కల నాలుగైదు మ్యాన్ హోల్స్ ఉన్నాయి.. అందులో ఒకటి వాటర్ బోర్డు వాళ్లు క్లీన్ చేశారు. ఘటన జరిగిన మ్యాన్ హోల్ మాత్రం హైడ్రా సిబ్బంది క్లీన్ చేశారు. మంచి చేస్తేనే మా ఖాతాలో వేసుకోవడం కాదు.. తప్పు జరిగినప్పుడు కూడా అంగీకరిస్తున్నాం. ఇతర శాఖలతో చిన్న చిన్న సమస్యలు తప్ప పెద్ద ఇబ్బందులు లేవు. జీహెచ్ఎంసీ పెద్ద ఆర్గనైజేషన్.. మేము ఎవరిపై పెత్తనం చెలాయించట్లేదు. మా అందరికీ బాస్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉన్నారు. మా శాంక్షన్ అయిన బడ్జెట్‌లో 3 నెలలది మాత్రమే రిలీజ్ అయింది. హైడ్రా పోలీస్ స్టేషన్‌లో త్వరలో కేసులు నమోదు చేస్తాం.

# పాఠశాల అభివృద్ధికి కలిసి కృషి






**ఎమ్మెల్యే కలెక్టర్, ఐపీస్ రూపేష్ భాగస్వామ్యం**
**ప్రభుత్వ పాఠశాల, కళాశాల అభివృద్ధికి దాతల సహకారం ప్రజాప్రతినిధులు హామీలు**
**ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేస్తాను" వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు**

**హనుమకొండ జిల్లా (హసన్‌పర్తి) జై భీమ్ న్యూస్**

హసన్‌పర్తి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనలో మరో మైలురాయి చేరుకుంది. పాఠశాల పూర్వ విద్యార్థి, ఐపీఎస్ అధికారి చెన్నూరి రూపేష్ సహకారంతో, మహర్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్సార్)లో భాగంగా రూ. 42 లక్షల వ్యయంతో కొత్తగా గ్రంథాలయం (లైబ్రరీ), కంప్యూటర్ ల్యాబ్, ఆడిటోరియం, రీడింగ్ రూమ్, కిచెన్ సౌకర్యం లు అందుబాటులోకి వచ్చాయి. ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారే నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని గర్వంగా పేర్కొన్నారు. చెన్నూరి రూపేష్ కృషిని అభినందిస్తూ, తాను కూడా ఆడిటోరియం ఫర్నిచర్‌ను స్వంత నిధులతో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల, కళాశాల క్రీడా మైదాన అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని చెప్పారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ విద్యార్థుల దశ జీవితంలో అత్యంత కీలకమని పేర్కొన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం సహకరిస్తున్న దాతలు, పూర్వ విద్యార్థులు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ఐఐటీ, నీట్, జేఈఈ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థులకు కోచింగ్ అందించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ప్రభుత్వ విద్యా సదుపాయాలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఐపీఎస్ అధికారి చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ.. చదువుకు పేదరికం అడ్డంకి కాదని, సంకల్పం ఉంటే లక్ష్యాన్ని చేరుకోవచ్చని" విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. తాను చదివిన పాఠశాలకు తిరిగి సహకారం అందించాలన్న తపనతో ఈ వసతులు కల్పించామని చెప్పారు. విద్యార్థులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవడమే కాకుండా, కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూ. 60,000 నగదు ప్రోత్సాహకం "స్వాన్ కంపెనీ" మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ, డైరెక్టర్ అరుణ అందజేశారు. పాఠశాలలు, కళాశాల అభివృద్ధికి సహకరించిన దాతలు సత్యనారాయణ, అరుణ, బ్లోచీవ్ టెక్నాలజీస్ సీఈవో ఉదయ్ తదితరులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, డీఐఈఓ గోపాల్, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సుమాదేవి, విజయలక్ష్మి, మహర్షి ఫౌండేషన్ చైర్మన్ చెన్నూరి రవి, తిరుపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు. ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు, దాతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఒకే వేదికపై కలసి పనిచేయడం, విద్యార్థుల భవిష్యత్తుకు కొత్త వెలుగులు నింపుతున్నది అన్నారు.

# కోతుల నుండి ప్రజల ప్రాణాలను కాపాడండి






**సిపిఎం మండల బాధ్యులు రత్నం ప్రవీణ్**

**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**

ములుగు మండల వ్యాప్తంగా గ్రామాలలో, ములుగు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో కోతుల బెడద చాలా తీవ్రంగా ఉందని దీనివల్ల అనేక రంగాల ప్రజలు తీవ్రంగా నష్టపోతు భయభ్రాంతులకు గురవుతున్నారని వెంటనే అధికారులు స్పందించి కోతుల నివారణ చర్యలు చేపట్టి ప్రజలకు భద్రత కల్పించాల్సిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ములుగు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల ఎమ్మార్వోకి అలాగే ములుగు పట్టణ మున్సిపాలిటీ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం పార్టీ మండల బాధ్యులు రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ ములుగు మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో మరియు ములుగు టౌన్ మున్సిపాలిటీ లో కోతులు సైరా విహారం చేస్తున్నాయని వాటి బెడద నుండి ప్రజలను కాపాడాలని కోతులు భయం తో ప్రతి రోజు కాపలా దారుడిలా ఉండాల్సివస్తుందని అయినప్పటికీ వాటి వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని ప్రధానంగా చిరు వ్యాపారులు రోజువారిగా రూపాయి రెండు రూపాయల లాభంతో అమ్ముకుంటున్న దుకాణదారుల పైన దుకాణాల పైన పడి అన్ని ఎత్తుకుపోతూ ఆగం చేస్తున్నాయని అలాగే పండ్ల వ్యాపారుల పండ్లు కూడా అన్ని ఎత్తుకుపోయి తింటున్నాయని వీటివల్ల దుకాణదారులకు మరియు పండ్ల వ్యాపారులకు రోజువారీగా వచ్చే లాభం కంటే నష్టపోవడమే ఎక్కువ ఉంటుందని అన్నారు అలాగే ద్విచక్ర వాహనదారులు పాదాచారులు ప్రమాదాల బారిన పడుతున్నారని మరియు వ్యవసాయదారుల పంట పొలాలను మొత్తం ఆగం చేస్తున్నాయని అలాగే స్కూల్ పిల్లలు స్కూల్ కి హాస్టల్ కి వచ్చి పోయే క్రమంలో కోతులు దాడి చేస్తాయని భయంతో పోవాలిసిన పరిస్థితి ఉందని అన్నారు ఇప్పటికే మండల కేంద్రం లో కోతులు కొందరి పైన దాడి చెయ్యడం జరిగిందని అన్నారు ఇలా కోతులు గ్రామాల్లోకి ప్రజల ఇండ్లలోకి చొరబడి దాడులు చేస్తున్నాయని వాటి వల్ల అనేక మంది ప్రజలు నష్టపోతున్నారని తెలియజేశారు వెంటనే అధికారులు స్పందించి కోతుల బెడద నుండి కాపాడాలని కోతులు గ్రామంలోకి పట్టణంలోకి రాకుండా నియంత్రించాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనియెడల ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొర్ర రాజు కలవల రవీందర్ టౌన్ కార్యదర్శి ఎండి సద్దాం హుస్సేన్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పసుల కోటయ్య గిరిజన సంఘం మండల నాయకులు నాయకులు గొంది సాంబయ్య పార్టీ మండల సభ్యులు చంటి బాలేశ్వర్ ప్రజలు బాధితులు మహమ్మద్ ఇగ్బల్ యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి నాయకుల బాధ్యతల స్వీకారోత్సవం

**క్రమశిక్షణకు కేంద్ర బిందువు**
**ఎన్ఎస్ఎస్**
**ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్**




**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థి నాయకుల బాధ్యతల స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం రోజున ఎంతో అద్భుతంగా, వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రీయ సాంకేతిక విద్యా సంస్థ (ఎన్ ఐటి) డిపార్మెంట్ ఆఫ్ ఫిజిక్స్ కు చెందిన ప్రొఫెసర్ హర్నాత్ దివి విచ్చేసి విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "విద్యార్థులు విద్యలోనే కాదు, అన్ని రంగాల్లోనూ రాణించాలి. కృషితో ఉన్నత లక్ష్యాలను సాధించి, భవిష్యత్తులో సమాజానికి దోహదపడే విధంగా ముందుకు సాగాలి" అని సూచించారు.అలాగే కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల విభాగానికి చెందిన అధికారిని డా.జీ. పద్మజ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించి, వివిధ విభాగాలలో రాణించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ పద్మజ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించాలంటే పాఠశాల విద్యలో నిష్ఠతో కూడిన క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు.విద్య అనేది విద్యార్థుల నేర్పరితనాన్ని అభివృద్ధి పరుస్తుందని తెలిపారు.ప్రధానోపాధ్యాయులు సరిత రెడ్డి పాఠశాల విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో సాధించిన విజయాలను గుర్తుచేసి అభినందించారు.ఈ సందర్భంగా నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్ సీసి) విద్యార్థులు కవాతు నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు. అనంతరం, పాఠశాలలో ఎన్నికైన హెడ్ బాయ్ వివేక్, హెడ్ గర్ల్ వర్షిత రెడ్డి, హౌస్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు వంటి విద్యార్థి ప్రతినిధులకు బ్యాడ్జీలు ప్రధానం చేసి, ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు.

# కేయూలో లా విద్యార్థుల ధర్నా

**పట్టించుకోని కేయూ అధికారులు**
**ఇన్చార్జి రిజిస్ట్రార్ కట్ల రాజేందర్,డిఆర్ పంజాల శ్రీధర్ విద్యార్థులకు నచ్చజెప్పారు**
**సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన కేయూ ఇన్స్పెక్టర్ రవికుమార్**
**కేయూ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ముందు లా కాలేజ్ విద్యార్థుల ధర్నా**




**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కేయూ పరిపాలన భవనం ముందు లా కాలేజ్ విద్యార్థిని విద్యార్థినులు శుక్రవారం ఉదయం మొదలుకొని సాయంకాలం వరకు ధర్నాకు కూర్చున్నారు. విద్యార్థుల నినాదాలతో హోరెత్తిన పరిపాలన భవనం. లా కాలేజీలో ఐదు సంవత్సరాలకు ఫ్యాకల్టీ రిక్రూట్మెంట్ చేసి నాణ్యమైన విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి బోధన విభాగాన్ని బలపేతం చేయాలని డిమాండ్ చేశారు. లా కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులకు హాస్టల్ ఫెసిలిటీ ఇవ్వాలని నినాదించారు. యూనివర్సిటీ నుండి విద్యార్థులు సుబేదారి లా కాలేజ్ వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించాలని బస్సు సౌకర్యం లేక చాలా సమయం వృధా అవుతుందని తెలిపారు. లా కాలేజీ బిల్డింగ్ సుమారు 40నుంచి 50 సంవత్సరాల కింద కట్టిన భవనం కావడంతో శిథిలావస్థకు చేరి పెచ్చులు విరిగి పడుతున్నాయని వాపోయారు. భయం భయంతో బ్రతుకుతూ క్లాసులు వింటున్నామని ఆందోళనలకు గురయ్యారు. విద్యార్థిని విద్యార్థినిలు హాస్టల్ ఫెసిలిటీ సరిగ్గా లేదని సౌకర్యాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నామని ఒక్కొక్క రూంలో 10 నుంచి వెళ్లి 20 మంది రూమ్ షేర్ చేసుకుంటాను అని తెలిపారు. మెస్సులో నాణ్యత లేని భోజనం పెడుతున్నారని అన్నంలో రాళ్లు వస్తున్నాయని పురుగులు అన్నం వస్తుందని, అట్టి ఆహారం తింటే మాకు వుడ్ పాయిజన్ అయి చాలా అనారోగ్యానికి గురవుతున్నామని తెలిపారు ఇటువంటి అన్నాన్ని కుక్కలు కూడా తినయని తెలిపారు. హాస్టల్ డైరెక్టర్, కేర్ టేకెర్లను . మార్చాలని డిమాండ్ చేశారు. 200 ఫీజులను తగ్గించాలని పేర్కొన్నారు. వైస్ చాన్సర్ కే ప్రతాపరెడ్డి ఫారెన్ టిప్పులో, ఉండగా, కేయూ రిజిస్ట్రార్ రామచంద్రం హైదరాబాదులో మీటింగ్ ఉన్నందున అందుబాటు లేకపోవడంతో సుమారు 7:45 నిమిషాలకు సాయంత్రం కేయూ పరీక్షల నియంత్రణ అధికారి రాజేందర్ కట్ల,డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీధర్ పంజాల ...లా కాలేజ్ ప్రిన్సిపల్ సుదర్శన్ పలువురు అధ్యాపకులు కేయూ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ రవికుమార్ లా విద్యార్థులతో చర్చించి హామీ ఇచ్చి విద్యార్థులకు నచ్చచెప్పి కేయూ రిజిస్ట్రార్ రామచంద్రం వచ్చాక తమ డిమాండ్లను వినతిపత్రం రూపంలో ఇచ్చి ధర్నాను కొనసాగించాలని హామీ ఇవ్వడంతో విద్యార్థిని విద్యార్థులు శాంతించి ధర్నాను నేపటికి వాయిదా వేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు స్టాలిన్, రాజు, లీనా, సందీప్ జైనాత్, సుమారు 40 నుంచి 50 మంది విద్యార్థి విద్యార్థులు ధర్నాలో పాల్గొన్నారుకే యూ ఎస్ఐలు బొజ్జ రవి, నవీన్ కుమార్ కానిస్టేబుల్ సుమన్, కానిస్టేబుల్ నరేష్, పోలీస్ సిబ్బంది విద్యార్థులకు రక్షణగా నిలిచారు.

# రాష్ట్రపతి భవన్‌లో జగదీప్ ధన్‌ఖడ్

**రాజీనామా తరవాత తొలిసారి దర్శనం**
**వెంకయ్యనాయుడుతో కులాసా కబుర్లు**

న్యూఢిల్లీ,సెప్టెంబర్12(జై భీమ్ న్యూస్): మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎట్టకేలకు దర్శనమిచ్చారు. ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. రాజీనామా అనంతరం ఆయన బాహ్య ప్రపంచానికి కనిపించడం ఇదే తొలిసారి. ప్రొటోకాల్ ప్రకారం.. ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. ఆయన నిర్ణయం అందరినీ షాక్‌కు గురి చేసింది. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేశాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోయారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వచ్చారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో ఉన్నారంటూ ప్రచారం కూడా జరిగింది. ధన్‌ఖడ్‌ను తాము చేరుకోలేకపోతున్నామని, ఆయన ఎక్కడ ఉన్నారంటూ ప్రశ్నించారు. ఆయన ఆరోగ్యంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. రాజీనామా చేసినప్పటి నుంచి ధన్‌ఖడ్ గురించి ఎలాంటి సమాచారం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన భద్రతపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ధన్‌ఖడ్‌కు ఏం జరిగింది..? ఆయన క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా..? అని ప్రశ్నించారు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ ఎంపీలు ప్రయత్నించినట్లు- చెప్పారు. కానీ, ఆయన్ని చేరుకోలేకపోతున్నట్లు- వెల్లడించారు. ఆయన ఆరోగ్యం ఎలా ఉంది?వంటి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ క్రమంలో జూలై 21 రాజీనామా తర్వాత అదృశ్యమైన ధన్‌ఖడ్.. ఇప్పుడు రాష్ట్రపతి భవన్‌లో జరిగిన అధికారిక కార్యక్రమానికి హాజరై తనపై వస్తున్న వార్తలకు చెక్ పెట్టారు. ప్రమాణ స్వీకరం కార్యక్రమంలో మరో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పక్కనే కూర్చుని సంభాషిస్తూ కనిపించారు. ఎంతో ఉల్లాసంగానూ ఉన్నారు. జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే ధన్‌ఖడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ రోజు ఉదయమంతా రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన.. రాత్రికల్లా అనూహ్య నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి దిగిపోతున్నట్లు- తెలిపారు. అయితే, నోట్ల కట్టల కేసుకు సంబంధించిన జస్టిస్ యశ్వంత్‌వర్మ అభిశంసన వ్యవహారంలో కేంద్రంతో విభేదాలు రావడం వల్లే ఆయన వైదొలిగినట్లు- విపక్షాలు ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పదవిని వీడిన తర్వాత తొలిసారి ధన్‌ఖడ్ బయట కనిపించారు.

# జంటజలాశయాలకు మరోమారు వరద

**దిగువకు నీటి విడుదలతో మూసీ ఉరకలు**
**పరివాహక ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు**

**హైదరాబాద్,సెప్టెంబర్12(జై భీమ్ న్యూస్):**

తెలంగాణతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జంట జలాశయాలకు మరోమారు భారీగా వరద నీరు చేరుకుంది. అలాగే మూసీకి కూడా భారీగా వరద నీరు చేరుకోవడంతో మూసీ పరివాహక ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు జీహెచ్ఎంసీ అధికారులు. జంట జలాశయాల గేట్లు- ఎత్తడంతో ఉగ్రరూపం దాల్చింది మూసీ. జియాగూడ, పురానాపూల్, చాదర్ ఘాట్, మూసారాంబాగ్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తోంది మూసీ. ఈ క్రమంలో జియాగూడ, పురానాపుల్ వద్ద ఆలయాలు, ధోబీ ఘాట్లు- నీట మునిగాయి. భారీగా వరద నీరు చేరడంతో జియాగూడ 100 ఫీట్ రోడ్డు మార్గం మూసివేశారు. అలాగే, హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జంట జలాశయాలకు భారీగా వరద నీరు చేరుకుంది. భారీగా వరద ప్రవాహంతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ ఎనిమిది గేట్లు- ఎత్తివేశారు. జంట జలాశయాల నుంచి 8,000 క్యూసెక్కుల వరద నీరు విడుదల చేశారు. హిమాయత్ సాగర్ నాలుగు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి.. 5, 215 క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు. అలాగే ఉస్మాన్ సాగర్ నాలుగు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి.. 2800 క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు అధికారులు. హిమాయత్ సాగర్ ఇన్ ఫ్లో 5500 క్యూసెక్కులకు చేరింది. ఉస్మాన్ సాగర్ ఇన్ ఫ్లో 2300 క్యూసెక్కులకు చేరింది.

# రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు

**అన్ని రకాల ఎరువులు సరిపడా నిల్వలు**
**మరోమారు స్పష్టం చేసిన అచ్చెన్నాయుడు**




**విజయవాడ,సెప్టెంబర్12(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో ఎరువులకు ఎటువంటి కొరత లేకుండా అందుబాటులో ఉన్నాయని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరోమారు స్పష్టంచేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. విజయవాడలోని క్యాంప్ ఆఫీస్ లో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం యూరియా, డీఏపీ, పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు సహా అన్నిరకాల ఎరువులు సరిపడా నిల్వలుగా ఉన్నాయని తెలిపారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలను పరిశీలిస్తూ, కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులతో ప్రతిరోజూ సమీక్షలు జరుగుతున్నాయని అన్నారు. మార్కెట్‌లో ఎరువుల కొరత లేకుండా, రైతుల అవసరాలకు అనుగుణంగా సరఫరాలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ఒక్క రైతు కూడా ఇబ్బందులు పడకుండా చూడటమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే రైతుల సమస్యల పరిష్కారం మా మొదటి కర్తవ్యం అని మంత్రి స్పష్టం చేశారు. ఎరువుల కొరత పేరుతో రైతులను మోసం చేయాలనుకునే డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అచ్చెన్నాయుడు. రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించేలా జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులు 24 గంటలు పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని సహకార సంస్థలు, రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ వ్యాపారుల వద్ద 82,054 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు-లో ఉందని తెలిపారు. వివిధ పోర్టుల నుండి మరియు తయారీ సంస్థల నుండి 29,236, మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలకు రవాణా దశలో ఉందన్నారు. 1,06,412 మెట్రిక్ టన్నుల యూరియా పలు పోర్టులు, తయారీ సంస్థల ద్వారా రాష్ట్రానికి సెప్టెంబర్ నెలాఖరకు చేరుకుంటాయని అన్నారు. రైతుల అవసరాలను గుర్తించిన కేంద్రం రాష్ట్రానికి మరో 24,894 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించారని, ఈనెల 15 తేదీ నుండి 22వ తేదీ లోపు విశాఖపట్నం పోర్టుకు యూరియా చేరుకుంటుందని తెలిపారు. ఈ యూరియా నిల్వలతో కరీఫ్ సీజన్ కు సరిపడా యూరియా అందరికి లభిస్తుందని, రాష్ట్రంలో ఎక్కడా కూడా యూరయా కొరత అనే మాట వినిపించదన్నారు.

# ఏపీలో ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటు యోచన

**తెలుగు సినిమా గ్లోబల్ అవుతోందన్న పవన్ కళ్యాణ్**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్12(జై భీమ్ న్యూస్):**

తెలుగు సినిమా ఇప్పుడు గ్లోబల్ సినిమా అవుతోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి, సినీనటు-డు పవన్ కల్యాణ్ అన్నారు. దిల్లీ పర్యటనలో భాగంగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా(ఎన్ఎస్‌డీ) కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ఎస్‌డీని చూస్తే మినీ ఇండియాలా దర్శనమిస్తోందని చెప్పారు. తనకు నటన నేర్పిన సత్యానంద్ ఎన్ఎస్‌డీ గురించి గొప్పగా చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. కళలు లేకపోతే సమాజంలో హింస ప్రబలుతుందని వ్యాఖ్యానించారు. ఏపీలో ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటు- చేసే ఆలోచనలో ఉన్నామన్నారు. క్యాంపస్ ఏర్పాటు-పై సీఎం చంద్రబాబుతో చర్చిస్తానని తెలిపారు.

# శభాష్ టేకుమట్ల పోలీస్






**టేకుమట్ల. జై భీమ్ న్యూస్**

భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలో మానేరు వాగులో ఇసుక నింపడానికి వెళ్లిన ఏడుగురు కూలీలు మరియు 9 ట్రాక్టర్లు అకస్మాత్తుగా పై నుండి వచ్చిన వరద వల్ల మధ్యలో చిక్కుకున్నారు.ఇట్టి సమాచారం అందుకున్న పోలీస్ శాఖ వెంటనే స్పందించి గ్రామస్తుల సహాయంతో వరదలో చిక్కుకున్న ఏడుగురు వ్యక్తులను తాడు సహాయంతో బయటికి తీసుకురావడం జరిగింది.వరద ఉధృతి పెరుగుతున్న కూడా ప్రాణాలను లెక్కచేయకుండా రోప్ సహాయంతో ఏడుగురు కూలీలు చిక్కుకున్న స్థలంలోకి వెళ్లి వారిని కాపాడిన కానిస్టేబుల్స్ మహేందర్ సతీష్ లను భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో రవి మరియు చిట్యాల సీఐ మల్లేశ్ శాలువతో సత్కరించి అభినందించారు.

# కానిస్టేబుల్ అలీమ్‌కు ఎస్పీ అభినందనలు



**కేసముద్రం. జై భీమ్ న్యూస్**

రైతన్నల కోసం లారీ డ్రైవర్ గా మారిన కానిస్టేబుల్ అలిమ్ ను శాలువాతో సన్మానించి అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపిఎస్ నిన్న యూరియా కోసం రైతులు కల్వలలో వేచిచూస్తున్నారు.., కేసముద్రం కు యూరియా లోడ్ తో వచ్చిన లారీ డ్రైవర్ మద్యం మత్తులో లారీ తోలే పరిస్థితిలో లేకపోయేసరికి వెంటనే కేసముద్రం పోలీస్ స్టేషన్ కు చెందిన బ్లూకోట్ ఆఫీసర్, కానిస్టేబుల్ అలీమ్ పై అధికారులకు సమాచారం ఇచ్చి, తానే లారీడ్రైవర్ గా మారిపోయి కేసముద్రం నుండి, కల్వలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ కు సకాలంలో యూరియాలోడ్ నీ చేర్చడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న రైతులు మరియు అధికారులు కానిస్టేబుల్ అలీమ్ అభినందించారు. సకాలంలో యూరియా రైతులకు అందించాలనే మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాద్ కేకన్ పడుతున్న తపన, కష్టం.. తనను కదిలించిందని, తన బాధ్యతగా బావించి అధికారుల అనుమతితో ఆ..పని చేసానని కానిస్టేబుల్ అలీమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎస్సై మురళి మరియు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఈ యేడాది చివర్లో భారత్‌కు ట్రంప్

**క్వాడ్ దేశాధినేతల సమావేశాల్లో పాల్గొనే ఛాన్స్**

**వాషింగ్టన్,సెప్టెంబర్12(జై భీమ్ న్యూస్):**

రష్యా చమురు కొనుగోలు కారణం చూపి ట్రంప్ విధించిన భారీ సుంకాలతో భారత్-అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం రెండు దేశాల మధ్య సుంకాల వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు- చేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ ఈ ఏడాది చివర్లో భారత్‌కు వచ్చే అవకాశం ఉంది. ఈ ఏడాది నవంబర్‌లో భారత్‌లో జరగనున్న క్వాడ్ దేశాధినేతల సదస్సుకు ట్రంప్ హాజరయ్యే అవకాశం ఉన్నట్లు- భారత్‌కు కాబోయే అమెరికా రాయబారి సెర్గీ గోర్ వెల్లడించారు. ఈ సదస్సు కోసం ఆయన ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు. ఈ పర్యటనకు సంబంధించి ఇంకా చర్చలు జరుగుతున్నాయని వివరించారు. 2017లో భారత్, జపాన్, అమెరికా, ఆస్ట్రేలియా దేశాలు క్వాడ్ కూటమిని ఏర్పాటు- చేశాయి. నాలుగు అగ్రదేశాలతో ఏర్పడిన కూటమి అధినేతలు 2021 సెప్టెంబరు 24న వాషింగ్టన్‌లో తొలిసారి భేటీ- అయ్యారు. ఇక గతేడాది సదస్సుకు అమెరికా ఆతిథ్యం ఇచ్చింది. ఈ సారి క్వాడ్ దేశాధినేతల సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. నవంబరులో న్యూఢిల్లీలో జరగబోయే సదస్సుకు ఆయా దేశాధినేతలు హాజరు కానున్నారు. ఈ కూటమి విదేశాంగ మంత్రుల సమావేశం ఈ ఏడాది జనవరిలో అమెరికాలో జరిగిన విషయం తెలిసిందే.

# విజువల్ ఎఫెక్ట్స్ పెద్ద అసెట్

### కొత్తదనంతో వచ్చిన మిరాయ్

హను-మాన్'తో భారీ విజయాన్ని అందుకున్న తేజ సజ్జా 'మిరాయ్'తో సూపర్ యోధాగా యాక్షన్ హంగామా చూపించేందుకు సిద్ధమయ్యాడు. 'ఈగల్' తర్వాత కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన చిత్రమిది. మంచు మనోజ్ ప్రతినాయకుడిగా నటించడం టీజర్, -ట్రైలర్లు అద్భుతమైన విజువల్స్‌తో ఆకట్టు-కోవడం.. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి. సామ్రాట్ అశోక్ కళింగ యుద్ధం గెలిచాక.. జరిగిన విధ్వంసాన్ని తలచుకుని పశ్చాత్తాప్పడతాడు. ఆ వినాశనానికి తనలోని దైవశక్తే ఓ కారణమని భావించి.. ఆ శక్తిని తొమ్మిది గ్రంథాల్లో నిక్షిప్తం చేసి.. వాటి రక్షణ బాధ్యతను తొమ్మిది మంది యోధుల చేతుల్లో పెడతాడు. కొన్ని శతాబ్దాల తర్వాత ఆ గ్రంథాలపై దుష్టశక్తి మహావీర్ లామా (మంచు మనోజ్) కన్నుపడుతుంది. అతను తనకున్న తంత్ర శక్తులతో ప్రపంచంలోని వివిధ ప్రదేశాల్లో ఉన్న ఎనిమిది మహిమాన్విత గ్రంథాల్ని.. దానికి రక్షణగా ఉన్న యోధుల్ని తుద ముట్టించి హస్తగతం చేసుకుంటాడు. అయితే అతను కోరుకున్నట్లుగా అమరత్వాన్ని సాధించి.. ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదగాలంటే తొమ్మిదో గ్రంథం అవసరమవుతుంది. కానీ, అమరత్వానికి సంబంధించిన ఆ గ్రంథాన్ని సొంతం చేసుకోవడం అంత తేలిక కాదు. ఎందుకంటే దానికి రక్షణగా ఉండేది అంబిక. మహావీర్ రూపంలో ప్రపంచానికి ఎదురు కానున్న ముప్పును ముందే జ్ఞాన దృష్టితో చూసిన అంబిక.. అతన్ని ఎదుర్కొనేందుకు తనకు పుట్టిన బిడ్డ వేద (తేజ సజ్జా)ను పసికందుగా ఉన్నప్పుడే దూరం చేసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనాథగా వివిధ ప్రాంతాల్లో పెరిగిన వేద తన బాధ్యతను.. తల్లి ఆశయాన్ని ఎలా తెలుసుకుంటాడు? మహావీర్ లామా నుంచి ప్రపంచానికి ఎదురు కానున్న ముప్పును తప్పించేందుకు అతనేం చేశాడు? ఇందుకు అతనికి రాముడు సృష్టించిన మిరాయ్ అస్త్రం ఎందుకు అవసరమైంది? చివరికి యుద్ధంలో ఎవరు గెలిచారు? అన్న అంశాలే కథగా చిత్రం తెరకెక్కింది. తొమ్మిది మహిమాన్విత గ్రంథాల సాయంతో అమరత్వాన్ని పొంది, తాను కోరుకున్నట్లు-గా సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాలనుకునే ఓ దుష్టశక్తికి.. ఆ వినాశాన్ని అడ్డుకునేందుకు దైవ సంకల్పంతో పుట్టిన ఓ సామాన్య మానవుడికి మధ్య జరిగిన సంగ్రామమే క్లుప్తంగా ఈ చిత్ర కథాంశం. కథను త్రేతాయుగంలోని శ్రీరాముడి నేపథ్యంతో ముడిపెట్టిన తీరు.. ఆయన కోదండాన్ని మిరాయ్ అస్త్రంలా సినిమాలో వినియోగించుకున్న విధానం.. ఈ మొత్తాన్ని తల్లి సెంటిమెంట్‌తో ముడివేసిన తీరు.. ఇలా అన్నీ ఇటు పిల్లల్ని అటు పెద్దల్ని థ్రిల్ చేసేలా ఉంటాయి. ఓ కొత్త సినిమాటిక్ అనుభూతిని అందిస్తాయి.టైటిల్ కార్డ్స్‌తోనే ప్రభాస్ వాయిస్‌తో కళింగ యుద్ధ నేపథ్యాన్ని.. తొమ్మిది గ్రంథాలకి ఉన్న




విశిష్ఠతను, శక్తిని పరిచయం చేసిన తీరు ప్రేక్షకులకు ఓ సర్‌ప్రైజ్ ఎలిమెంట్. దీంతో కథ మొదలైన దగ్గరి నుంచే ప్రేక్షకుడు దానితో కలిసి ప్రయాణం చేయడం ప్రారంభిస్తాడు. ఆ తర్వాత ఒకవైపు అంబిక.. మరోవైపు మహావీర్ లామా పాత్రల్ని తెరపైకి తెచ్చి.. వాళ్ల లక్ష్యాల్ని.. వారివల్ల కథలో సంఘర్షణ ఎలా పుట్టనుందన్నది రుచి చూపించారు. ఇక లామా నుంచి ఎదురు కానున్న ముప్పు అడ్డుకునేందుకు అంబిక బిడ్డను వెతికి తీసుకొచ్చేందుకు కథానాయిక సిద్ధమవ్వడం.. ఈ క్రమంలో చార్మినార్ కుర్రాడిగా హీరో తెరకు పరిచయమైన తీరు.. ఈ మధ్యలో వచ్చే యాక్షన్ సీక్వెన్స్ అలరిస్తాయి. హీరో ఎప్పుడైతే తన జన్మ రహస్యాన్ని.. తల్లి సంకల్పాన్ని తెలుసుకుని మిరాయ్ అస్త్రాన్ని సాధించేందుకు ప్రయాణం ప్రారంభిస్తాడో అక్కడి నుంచే కథ మరింత రసవత్తరంగా మారుతుంది. ఈ క్రమంలో కళ్లు చెదిరేలా సంపాతి ఎపిసోడ్‌తో విరామ సన్నివేశాల్ని తీర్చిదిద్దుకున్న విధానం ప్రేక్షకుల్ని థ్రిల్ చేస్తుంది.మిరాయ్ వేద చేతికి వచ్చాక అతను యోధాగా ఎలా మారాడు.. తల్లి జాడను వెతుక్కుంటూ వెళ్లిన ప్రయాణంలో అతను తెలుసుకున్న నిజమేంటి? ఆమె తొమ్మిదో గ్రంథాన్ని దాచి పెట్టిన ప్రాంతాన్ని అతనెలా కనిపెట్టాడు? అక్కడికి ఎలా చేరుకున్నాడు? ఆ గ్రంథం కోసం మహావీర్ లామాకు వేదకు మధ్య ఎలాంటి పోరు సాగిందన్నది ద్వితీయార్ధానికి కీలకం. వీటిలో వేద మిరాయ్ శక్తిని అర్థం చేసుకుని.. దాన్ని తన అస్త్రంగా చేసుకుని యోధగా మారడం.. ఈ క్రమంలో దాని సాయంతో మహావీర్ లామా గ్యాంగ్‌ను చితక్కొటడం థియేటర్లో ప్రేక్షకులకు మంచి కిక్ ఇస్తుంది. మహావీర్ లామాగా మనోజ్ విలనిజం.. తన లుక్, స్క్రీన్ ప్రజెన్స్ చక్కగా కుదిరాయి. అయితే ఆ పాత్ర గతాన్ని ఇంకాస్త శక్తిమంతంగా తీర్చిదిద్దాల్సింది. హీరో తల్లిగా అంబిక పాత్రలో శ్రియ ఆకట్టుకుంటుంది. కథలో ఎంతో ప్రాధాన్యమున్న పాత్ర ఆమెది. జగపతిబాబు, జయరామ్ పాత్రల పరిధి చిన్నదే అయినా కథలో ప్రాముఖ్యత ఉంది. రితికా హీరోకి దారి చూపే పాత్రగా కనిపించింది.



# రాజాసాబ్ షూటింగ్ పార్ట్ పూర్తి

### నటి మాళవికా మోహనన్ వెల్లడి

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. వరుసగా భారీ సినిమాలతో బిజీగా మారిపోయిన ఆయన, ఇప్పుడు ఓ వినూత్న కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. మారుతీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమా సంక్రాంతికి థియేటర్లలో సందడి చేయడానికి రెడీ అవుతోంది. ఇప్పటి వరకు యాక్షన్, రొమాన్స్, ఫాంటసీ సినిమాల్లో అలరించిన ప్రభాస్, తన కెరీర్‌లో మొదటి సారి హారర్ అండ్ కామెడీ నేపథ్యంలో రూపొందిన సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ-మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రభాస్‌తో కలిసి పనిచేయడం తనకు ప్రత్యేక అనుభవంగా మారిందని ఆమె తాజాగా వెల్లడించింది. ప్రభాస్ చాలా శాంతంగా ఉంటారు. ఆయన వయసు నాకంటే ఎక్కువే అయినా, ఆయనను చూస్తే అలానే అనిపించదు. సహజంగా ఉంటారు. 'రాజా సాబ్'లో మా జంట చాలా బాగా వర్కౌట్ అయిందని ఆమె అన్నారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.అయితే పనిలో పనిగా మూవీకి సంబంధించిన అప్‌డేట్ కూడా వచ్చింది. సినిమా కూడా పూర్తయ్యింది. కొన్ని పాటలను చిత్రీకరించాల్సి ఉందని పేర్కొంది ఈ బ్యూటీ-. ప్రస్తుతం మాళవిక చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రభాస్ సరసన మాళవికతో పాటు- నిధి అగర్వాల్ మరియు రిద్ధి కుమార్ కూడా కథానాయికలుగా నటిస్తున్నారు. ముగ్గురు హీరోయిన్లతో వస్తున్న ఈ ఫామిలీ ఎంటర్టైనర్‌లో ప్రతి పాత్రకూ ప్రత్యేకత ఉందని యూనిట్ చెబుతోంది. ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తున్నాడు. అక్టోబర్ 23 ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా 'రాజా సాబ్' నుంచి ఫస్ట్ సాంగ్ రాబోతున్నట్లు- బలమైన సమాచారం. అయితే ఈ విషయంపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# సోషల్ మీడియాకు దూరంగా అనుష్క

చాలా రోజుల విరామం తర్వాత ఇటీవల 'ఘాటి'తో పలకరించారు అనుష్క. కొన్నేళ్లుగా మీడియాకు దూరంగా ఉంటోన్న ఆమె తాజాగా సోషల్ మీడియాకు కూడా దూరంగా ఉండనున్నట్లు- ప్రకటించారు. సోషల్ మీడియాకు కొంతకాలం బ్రేక్ ఇస్తున్నట్లు- తెలుపుతూ పోస్ట్ పెట్టారు. తానే స్వయంగా లెటర్ రాసి దాన్ని పోస్ట్ చేశారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనుకుంటున్నా. ఎప్పుడూ స్క్రోలింగ్ చేసే లైఫ్‌కు దూరంగా.. నిజమైన ప్రపంచానికి దగ్గరగా ఉండాలని నిర్ణయించుకున్నా. త్వరలోనే మరిన్ని మంచి కథలతో మరింత ప్రేమతో మీ ముందుకువస్తాను' అని తాను రాసిన లెటర్‌ను పోస్ట్ చేశారు. ఈ లెటర్ వైరల్ కావడంతో అనుష్క (ఆషఠీశ) ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారా అని అభిమానులు చర్చించు కుంటున్నారు. ఇటీవల వచ్చిన 'ఘాటి' ప్రచారంలోనూ స్వీటి పరోక్షంగా పాల్గొన్నారు. రానా, అల్లు అర్జున్‌లతో ఫోన్‌లో మాట్లాడి సినిమా విశేషాలతో పాటు- కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తాను కొన్ని రోజులుగా ఎక్కడికీ వెళ్లడం లేదని చెప్పారు. ఇంట్లో జరిగే పెళ్లిళ్లకు కూడా హాజరుకావడం లేదన్నారు. త్వరలోనే అందరి ముందుకువస్తానని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తానని అభిమానులకు హామీ ఇచ్చారు. ఇక క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క ప్రధాన పాత్రలో యాక్షన్ -క్రై-మ్ డ్రామాగా 'ఘాటి' రూపొందింది. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన ఆ చిత్రం మిశ్రమ ఫలితాన్ని అందుకుంది







# మిరాయ్ వీఎఫ్ఎక్స్ అద్భుతం

### సోషల్ మీడియాలో ప్రశంసలు

తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో యువ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని రూపొందించిన ఫాంటసీ ఫిల్మ్ 'మిరాయ్' భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చింది. దీని వీఎఫ్ఎక్స్‌పై సోషల్ మీడియాలో ప్రశంసలు కురుస్తున్నాయి. వీఎఫ్ఎక్స్ వర్క్ అద్భుతంగా ఉందంటూ నెటిజన్లు చిత్రబృందాన్ని అభినందిస్తున్నారు. తాజాగా దీనిపై నిర్మాత విశ్వప్రసాద్ పోస్ట్ పెట్టారు. దీని విడుదలకు ముందు విశ్వప్రసాద్ పలు ఇంటర్వ్యూల్లో ఈ సినిమా వీఎఫ్ఎక్స్‌పై ధీమా వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. తాజాగా సినిమా విడుదలయ్యాక ఆయన ఇదే విషయాన్ని ప్రస్తావించారు. 'మా టీ-మ్‌ను చూస్తుంటే నాకు చాలా గర్వంగా ఉంది. -ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కూడా నేను వీఎఫ్ఎక్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాను (ఃసశ ÷ఎఎ÷ృ). ఎంతో అద్భుతంగా దీన్ని తీర్చిదిద్దారు. ఫ్రేమ్ టూ ఫ్రేమ్ చెక్ చేసినా బ్లర్ లేకుండా స్పష్టంగా కనిపిస్తున్నాయి. నిజంగా అసాధారణమైన పనిని చేశారు' అంటూ టీ-మ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సినిమా విడుదల సందర్భంగా సోషల్ మీడియాలో సందడి నెలకొంది. మూవీ టీ-మ్‌కు ఆల్ ది బెస్ట్ చెబుతూ అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు. మంచు మనోజ్ కీలక పాత్రలో కనిపించిన ఈ సినిమాకు మంచు విష్ణు ఆల్ ది బెస్ట్ చెప్పారు. మంచి విజయం సాధించాలని కోరుకున్నారు.